ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 29, అక్టోబర్ 2022 16 పేజీలు


2లో...

# నిందితులకు త్వరితగతిన శిక్షపడేలా కృషి చేయాలి

- సమీక్షా సమావేశంలో డీజీపీ మహేందర్‌రెడ్డి




క్రీడలు లేవు, క్రీడాకారులు లేరు
అలంకార ప్రాయంగా క్రీడా ప్రాంగణాలు
అసంపూర్తి పనులతో
అందుబాటులోకి రాని వైనం
అధికారుల నిర్లక్ష్యంతో నీరుగారుతున్న
ప్రభుత్వ లక్ష్యం

2 లో..

# ఆటలా.. అవెక్కడ?

**కొత్తగూడెం, ప్రభాతవార్త :** పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు అన్నట్లుగా.. పల్లెల నుంచే దేశానికి పేరు తెచ్చే క్రీడాకారులు తయారవుతారనే నమ్మకంతో ఊరుకో క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ప్రతి పల్లె నుంచి అన్ని క్రీడల్లో ప్రతిభావంతులైనా క్రీడాకారులను తయారు చేసేందుకు క్రీడా ప్రాంగణాల నిర్మాణానికి సర్కార్ శ్రీకారం చుట్టింది. యుద్ధ ప్రతిపాదికన పనులు పూర్తి చేసి, క్రీడలు నిర్వ హించేందుకు మైదానాలను ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో పనులను వేగవంతం చేసింది. కానీ పాలకుల అలసత్వం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వం లక్ష్యానికి గండిపడింది. క్రీడా మైదానాలు లేక క్రీడల నిర్వహణ, క్రీడాకారులు లేకుండా పోయింది. దీంతో గ్రామాలో ఉన్న క్రీడా ప్రాంగణాలు అలంకారప్రాయంగా మిగిలాయి.


2లో...

టార్గెట్ కొరియర్స్
మావోయిస్టు చర్యలతో
ఇన్‌ఫార్మర్ల గుండెల్లో వణుకు
ఛత్తీస్‌గఢ్‌లోని మజ్జూరు
కొత్తపల్లిలో దారుణహత్య

# చంపుడు పందెంలో.. ఆదివాసీలే సమిధలు



పోలీసులకు సవాల్‌గా మారిన వరుస హత్యలు

సహకరించండి .. సాయమందిస్తామని ఒకరు అంటుండగా.. సహకరిస్తే ప్రాణం తీస్తామని మరొకరు అంటున్నారు. ఒకరిది ఉద్యోగ బాధ్యత కాగా, మరొకరి ది ఉద్యమ బాధ్యత. ఇలా ఇరువురి మధ్య నడుస్తున్న ప్రచ్ఛ న్న యుద్ధంలో బలి పశువులు ఎందరో .. పోలీసులకు ఇన్‌ఫార్మర్‌గా మారి మావోయిస్టుల అడుగు జాడలు చేరవేస్తూ మావో ఉద్యమానికి ద్రోహం తలపెట్టిన వారికి ప్రజల చేతిలో శిక్ష తప్పదని హెచ్చరికలు చేసి అంతమొందిస్తుండగా.. మావోయిస్టు హత్యలన్నీ బూటకమే అని అమాయకులను హతమారుస్తున్నా రని పోలీసుల వాదన. ఇలా ఇరువురి మధ్య జరుగుతున్న అంతర్యుద్ధంలో ఆదివాసీ ప్రజలే సమిధలు. చర్ల, ప్రభాతవార్త


2లో...

# ఘోర ప్రమాదం





బావిలోకి దూసుకెళ్లిన కారు..
నలుగురు మృతి
ప్రాణాలతో బయటపడ్డ ముగ్గురు
మృతుల్లో ఇద్దరు టేకులపల్లి మండల వాసులు

# రెచ్చిపోయిన గంజాయి స్మగ్లర్లు

-ఎక్సైజ్ కానిస్టేబుల్‌పై దాడి
-గంజాయి, కారుని వదిలేసి పరారైన స్మగ్లర్లు


2లో...

బూర్గంపహాడ్, ప్రభాతవార్త
బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో గంజాయి స్మగర్లు


16లో...

# పోలీస్ సిబ్బంది హెచ్ఆర్ఎంఎస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్

# ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పొంగులేటి జన్మదిన వేడుకలు

-బైక్ ర్యాలీలు, హెల్త్ క్యాంపులు, ప్రత్యేక పూజలు
-పొంగులేటికి కేటీఆర్, హరీశ్‌రావు శుభాకాంక్షలు




9లో...


2లో...

# అట్టహాసంగా రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం



-తొలిరోజు పోటెత్తిన క్రీడాభిమానులు
-పురుషులు, మహిళల విభాగంలో డే అండ్ నైట్ ఆటలు
-ఉమ్మడి జిల్లా నుంచి భారీగా తరలివచ్చిన శ్రేణులు
-పోటీలను ప్రారంభించిన జిల్లా డివైఎస్‌వో పరంధామరెడ్డి

# ఆటలా.. అవెక్కడ..?

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా క్రీడా ప్రాంగణాలు పరిస్థితి ఈ విధంగానే ఉన్నాయి.. మైదానాల్లో మాత్రం వరి ధాన్యం కుప్పలు పోయడం, కొన్ని గ్రామాల్లో అయితే పనుల నిర్మాణం చేపట్టకపోవడం పై అధికారులకు ఉన్న చిత్తశుద్ధి కనిపిస్తుంది. పనులు పూర్తి చేసుకొని క్రీడలకు నిర్వహించేందుకు అందుబాటులోకి వస్తే, ఎంతో మంది క్రీడాకారులు తయారు అవుతారు. కానీ అలాంటి చర్యలు తీసుకునేందుకు పాలకులు, అధికారులు ముందుకు రావడం లేదు. వాలీబాల్, ఖోఖో, ఫుట్‌బాల్, వ్యాయామం చేసుకునేందుకు బార్‌లు సైతం క్రీడాప్రాంగణాలు ఉపయోగపడుతాయి. పూర్తి అయిన వాటిలో ఇప్పటి వరకు ఎలాంటి క్రీడలూ నిర్వహించకపోవడం, క్రీడాకారులను తయారు చేసేందుకు అధికారులు ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదని యువకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్రీడా ప్రాంగణాలు నిర్మాణాలు నిర్మించేందుకు ఈజీఎస్ నిధులు కావడంతో త్వరగతిన చేసిన పనులకు నిధులు రావనే బెంగతో ప్రజాప్రతినిధులు ముందుకు రావడం లేదు. ఇప్పటికి చేసిన పనులు బిల్లుల రాకపోవడంతో అప్పుల పాలయ్యామని పలువురు సర్పంచ్‌లు వాపోతున్నారు. అందుకే మిగితా క్రీడాప్రాంగణాలు చేసేందుకు ప్రజాప్రతినిధులు ఆసక్తి చూపడంలేదు. ఇప్పటికైనా చేసిన పనులకు బిల్లులు మంజూరు చేసి, అసంపూర్తిగా మిగిలిన పనులు పూర్తి చేసి, క్రీడలు నిర్వహించి, క్రీడాకారులు తయారు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని యువకులు కోరుతున్నారు.

# ఆదివాసీలే సమిధలు..

నిన్నటి వరకు తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతానికే పరిమితం అయిన మావోయిస్టు కార్యకలాపాలు తెలంగాణ ప్రాంతంలో తమ పూర్వవైభవాన్ని చాటుకునేందుకు పావులు కదుపుతున్నారు. మావో ప్రభావిత జిల్లాలైన ములుగు, భూపాలపల్లి, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలలో ఇటీవల మావోయిస్టులు తమ కార్యకలాపాలకు పదును పెట్టినట్లు తెలుస్తుంది. మావోయిస్టులు తమ ఉద్యమాన్ని విస్తృత పరుస్తున్నారని ఊపందుకున్న నిఘా వర్గాలు పోలీసు వ్యవస్థను అప్రమత్తం చేసింది. ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు జిల్లాల పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి అణువణువు గాలింపు చర్యలు చేపట్టాలు మావోయిస్టు కట్టడికి సరిహద్దు ప్రాంతాలలో నూతన బేస్ క్యాంపు నిర్మాణాలు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. గడిచిన మూడు నెలల కాలంలో పోలీసు బాస్ (డిజీపీ) రెండు సార్లు పర్యటించారు. సరిహద్దు ప్రాంతంలో మావోయిస్టుల కట్టడికి తీసుకోవాల్సిన చర్యలపై మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల జిల్లా ఎస్పీలో ప్రత్యేక సమావేశంలో ఏర్పాటు చేసి దిశానిర్ధేశ్యం చేశారు. డీజీపీ పర్యటించిన మూడు రోజుల వ్యవధిలోనే ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం ముజ్జూరు కొత్తపల్లి గ్రామానికి చెందిన జాడి సంపత్‌ను ఇన్‌ఫార్మర్ నెపంతో హత్యచేసి పోలీసులకు సవాల్ విసిరారు.

**-టార్గెట్ కొరియర్స్ ..**

పోలీసు ఇన్‌ఫార్మర్‌లుగా వ్యవహరిస్తున్నారనే నెపంతో మావోయిస్టులు వరుస హత్యలకు పాల్పడుతున్నారు. మావోయిస్టు ఉద్యమానికి పోలీసులు ఇచ్చేడబ్బుకు వారి మాటలను నమ్మి ఉద్యమానికి ద్రోహం చేస్తున్నారని, ఉద్యమానికి ద్రోహం చేసే వారికి ప్రజాకోర్టులో శిక్ష తప్పదని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. గత 2020 అక్టోబర్ 11న మలుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామానికి చెందిన మాదూరి భీమేశ్వరరావును ఇన్‌ఫార్మర్ నెంపతో హత్యచేసిన మావోయిస్టులు ఈ ఏడాది సూరవీడు మాజీ సర్పంచ్ కొర్సా రమేష్‌ను డిశంబర్‌లో హత్యచేశారు. అనంతరం ఇన్‌ఫార్మర్‌గా వ్యవహరిస్తున్నాడని జీవన్ అనే మాజీ మావోయిస్టుని కిడ్నాప్ చేసి మూడు రోజుల అనంతరం ప్రజాకోర్టు నిర్వహించి క్షమాభిక్ష పెట్టి వదిలేశారు. చర్ల మండలం కుర్ణపల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్‌ను ఆగష్టు 31న ఇన్‌ఫార్మర్ నెపంతో హత్యచేశారు. పోలీసు ఇన్‌ఫార్మర్‌లుగా మారి ఉద్యమానికి ద్రోహం చేస్తున్నందు వల్లనే ప్రజాకోర్టులో శిక్షిస్తున్నామని హత్య ప్రదేశంలో లేఖలు సైతం విడుదల చేస్తూ సంచలనం కల్పిస్తున్నారు.

**-పోలీసులకు సవాల్‌గా మారిన వరుస హత్యలు**

ఛత్తీస్‌ఘడ్ తెలంగాణ సరిహద్దు ప్రాంతం నివురుగప్పిన నిప్పులా మారింది. మావోయిస్టుల కట్టడికి ప్రత్యేక వ్యూహాలు రచించి ముందుకు సాగుతున్నా ఇన్‌ఫార్మర్‌ల పేరిట మావోయిస్టులు సాగిస్తున్న వరుస హత్యలు పోలీసులకు సవాల్‌గా మారింది. మావోల కట్టడికి పలు విధాలుగా చర్యలు తీసుకుంటున్నప్పటికి హత్యఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల మావోయిస్టు అగ్రనేత దామోద్ భార్య రజిత పోలీసులకు చిక్కడం మరో అగ్రనేత రామన్న భార్య లొంగుబాటులో కొంత ఊపు మీద ఉన్న పోలీసు వర్గాలకు ఇన్‌ఫార్మర్‌ల పేరిట మావోయిస్టులు సాగిస్తున్న హత్యలతో పోలీసుల్లో కొంత ఆందోళన మొదలైంది. తాజాగా సరిహద్దు కొత్తపల్లిలో చోటుచేసుకున్న హత్యతతో పోలీసులు మరింత అప్రమత్తం అయ్యారు. అటు పోలీసులకు మావోల నడుమ సాగుతున్న యుద్ధతంత్రంలో ఏజెన్సీలోని ప్రజానీకం భయాందోళన చెందుతున్నారు.

# ఘోర ప్రమాదం

**(మొదటి పేజీ తరువాయి..)**

**ఇల్లెందు/కేసముద్రం, ప్రభాతవార్త :**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం బైపాస్ వద్ద కారు బావిలోకి పల్టీ కొట్టిన సంఘటనలో నలుగురు వ్యక్తులు మృతి చెందగా, మరో ముగ్గురు బతికి బయటపడ్డారు. వివరాల్లోకి వెళితే.. ఇల్లెందు నియోజకవర్గంలోని టేకులపల్లి మండలం గోల్యాతండా పంచాయతీ బి కాలనీతండాకు చెందిన గుగులోత్ బిక్కు తన ఎర్టిగా కారులో తన బావమరిది బానోత్ భద్రు, భద్రు భార్య బానోత్ అచ్చాలి, భద్రు మనవడు మాలోత్ తనూజ్, మనవరాలు మాలోత్ సుమలతలు కలిసి శుక్రవారం మహబూబాబాద్ జిల్లా అన్నారం షరీఫ్‌కు బంధువులు దేవున్ని పెట్టుకునే కార్యక్రమానికి వెళ్లారు. అన్నారం షరీఫ్‌లో పూజ కార్యక్రమాలు పూర్తయి, భోజనాలు అయ్యాక కారు టేకులపల్లికి బయలు దేరే సమయంలో వారి బంధువుల్లో మహబూబాబాద్‌కు చెందిన లలిత, సురేష్ వారు తమని మహబూబాబాద్‌లో దించాలని లిఫ్ట్ అడగడంతో కారులో ఖాళీ ఉందని వారిని కూడా కారులో ఎక్కించారని తెలిసింది. అన్నారంషరీఫ్ నుంచి బయలు దేరాక కేసముద్రం బైపాస్ వద్ద ఉన్న బావిలోకి కారు దూసుకు పోయింది. కారులో ప్రయాణిస్తున్న ఏడుగురిలో డ్రైవర్ గుగులోత్ బిక్కు, మాలోత్ సుమలత, మాలోత్ తనూజ్‌లు కారు ముందు సీట్లలో కూర్చోవడంతో కారు అద్దాలు తీసి ఉండగా, బావిలో పడ్డాక, నీటి నుంచి బయటకు రాగానే సమీపంలో ఉన్న వారు వారిని రక్షించారు. కారులో ఉన్న బానోత్ భద్రు, బానోత్ అచ్చాలి, లలిత, సురేష్‌లు మృతి చెందారు. కేసముద్రం పోలీసులు, స్థానికుల సహాయంతో జేసీబీతో కారుని బయటకు తీసి, మృతదేహాలను గుర్తించారు. మృతుల్లో టేకులపల్లి మండలం గోల్యాతండాకు చెందిన భార్యాభర్తలు బానోత్ భద్రు, బానోత్ అచ్చాలి, మహబూబాబాద్‌కు చెందిన లలిత, సురేష్‌లుగా గుర్తించారు. గోల్యాతండాకు చెందిన వారు మృత్యువాతకు గురికావడంతో స్థానిక సర్పంచి బోడ నిరోషామంగిలాల్ ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకొని వారి సహాయక చర్యలు చేపట్టేందుకు కృషి చేశారు. మృతదేహాలను పోస్టుమార్టం అయ్యాక గోల్యాతండాకు తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. విషయం తెలిసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య కేసముద్రం వెళ్లేందుకు సిద్ధమైనట్లు తెలిసింది.

**దైవదర్శనానికి వెళ్లి అనంతలోకాలకు..**

బంధువు ఇంట్లో దేవునికి పూజలు చేస్తున్నారని సమాచారంతో సొంత కారులో బయలు దేరి అనంత లోకాలకు చేరుతారని ఎవరూ ఊహించలేదు. మృతి చెందిన బానోత్ భద్రు, ఆయన భార్య బానోత్ అచ్చాలి, వారి మనవడు మాలోత్ సుమలత, మాలోత్ తనూజ్‌లతో పాటు భద్రు బావ అయిన గుగులోత్ బిక్కు కారులో బయలు దేరారు. మహబూబాబాద్ జిల్లా అన్నారంషరీఫ్‌లో పూజలు ముగించుకొని భోజనం కూడా చేశారు. ఇక ఇంటికి వెళ్లడమే ఆలస్యం అన్నట్లుగా బయలు దేరే సమయంలో మహబూబాబాద్‌కు చెందిన మరో ఇద్దరు బంధువులు మార్గమధ్యలోనే కదా కారులో ఖాళీ ఉంది మమ్మల్ని కూడా తీసుకెళ్లమని ప్రాదేయ పడటంతో కారులో ఖాళీ ఉండటంతో వారిద్దరిని కూడా ఎక్కించుకొని ఇంటిబాట పట్టారు. ఇంతలోనే ఇంత ప్రమాదం జరుగుతుందని ఊహలో కూడా ఊహించలేదు. క్షణంలోనే కారు రహదారి పక్కనే ఉన్న బావిలోకి దూసుకు పోయింది. ఎవరు బతికారో ఎవరు మృతి చెందారో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. ఇంతలో అటుగా వచ్చిన వారి సహాయంతో కారులో ప్రయాణిస్తున్న డ్రైవర్ బిక్కు, సుమలత, తనూజ్‌లు నీటిలో కొట్టుకుంటుండగా, వారిని స్థానికులు రక్షించి బయటకు తీశారని తెలిసింది. ఈ ముగ్గురిలో డ్రైవర్ తన సీటులో ఉండగా, మిగతా ఇద్దరు ముందు సీటులో కూర్చున్నారని తెలిసింది. కారుకు ఉన్న ముందు సీటు పక్కన అద్దాలు రెండువైపులా తీసి ఉండటం వల్లే బయటకు రాగలిగినట్లు తెలుస్తుంది. మిగతా వారు ప్రయత్నం చేసినా వచ్చే అవకాశం లేకుండా పోయింది. ఒకవైపు రాత్రి అవుతుండటంతో స్థానికులు, పోలీసుల సహాయంతో జేసీబీని తీసుకొచ్చి కారుని బయటకు తీసినట్లు సమాచారం. దైవదర్శనానికి వెళ్లి వారు ఇలా విగతజీవులుగా వస్తారని అనుకోలేదని స్థానికులు భోరున విలపిస్తున్నారు. సుమలత, తనూజ్ తండ్రి ఏడాది క్రితం మృతి చెందరాని స్థానిక సర్పంచి తెలిపారు. ఒకే కుటుంబానికి చెందిన భార్యాభర్తలు ఇద్దరు మృతి చెందడంతో ఆ గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# రెచ్చిపోయిన గంజాయి స్మగ్లర్లు

రెచ్చిపోయారు. గంజాయి అక్రమ రవాణా చేస్తున్నారని పక్కా సమాచారంతో భద్రాచలం ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా, గంజాయి స్మగ్లర్లు భద్రాచలం ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద కారు ఆపకుండా ముందుకు పోనించారు. ఈ క్రమంలో ఎక్సైజ్ కానిస్టేబుల్ బూర్గంపహాడ్ మండలం పరిధిలోని లక్ష్మీపురం గ్రామం వద్ద కారుకు అడ్డుగా ఎక్సైజ్ కారు నిలపడంతో కారు దిగిన గంజాయి స్మగ్లర్లు ఎక్సైజ్ కానిస్టేబుల్‌పై దాడి చేసి ఒక కానిస్టేబుల్‌ని గాయపరిచి కారును, గంజాయిని అక్కడే వదిలేసి పరారయ్యారు.

# నింధితులకు త్వరితగతిన శిక్షపడేలా కృషి చేయాలి

**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:**

నింధితులకు త్వరితగతిన శిక్ష పడే విధంగా కృషి చేసి కన్విక్షన్ రేటును పెంచాలని డీజీపీ ఎం.మహేందర్‌రెడ్డి అన్నారు. అన్ని జిల్లాల పోలీస్ ఉన్నతాధికారులతో శుక్రవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలీస్ అధికారులు నిష్పక్షపాత నేర పరిశోధన, కేసుల దర్యాప్తు, సమగ్ర విచారణ, నింధితుల అరెస్టు, చార్జిషీట్ సమర్పించే వరకు ఖచ్చితమైన ప్రమాణాలు పాటిస్తూ బాధితులకు భరోసా కల్పించడం ద్వారా ప్రజలకు పోలీసులపై మరింత నమ్మకం పెరుగుతుందన్నారు. నిరంతరం నిఘా, షీటీమ్స్ సహాయంతో మహిళలు, చిన్న పిల్లలపై జరుగుతున్న నేరాలను అదుపు చేయగలుగుతున్నామన్నారు. నమోదయ్యే ప్రతీ కేసులో సమగ్ర విచారణ చేపట్టి సాక్ష్యాలను సకాలంలో న్యాయస్థానంలో ప్రవేశపెట్టి నింధితులకు శిక్షపడేలా క్షేత్రస్థాయిలో దృష్టి సారించాలని సూచించారు. ఎస్పీ కార్యాలయంనుంచి జిల్లా ఎస్పీ వినీత్, కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు, డీసీఆర్‌బీ డీఎస్పీ నందీరాం, పాల్వంచ డీఎస్పీ సేత్యనారాయణ, సీఐ ఉపేందర్, కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఐటీ కోర్ అధికారులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

**ఖమ్మం ప్రభాతవార్త ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అనుమతిని పురస్కరించుకొని ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో పొంగులేటి స్వరాజ్యం-రాఘవరెడ్డి (పీఎస్ఆర్) ఛారిటబుల్ ట్రస్ట్ పేరిట ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను జిల్లా డివైఎస్‌వో పరంధామరెడ్డి ప్రారంభించారు. శుక్రవారం రాత్రి నగరంలోని సర్ధార్ పటేల్ స్టేడియంలో జరుగుతున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి కబడ్డీ ఛాంపియన్ ట్రోపి పురుషులు, మహిళల విభాగం రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ఆయన పాల్గొని టాస్ వేసి ప్రారంభించారు. రాష్ట్ర తెరాస నాయకులు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా ఈ నెల 28,29,30 తేదీలలో మూడు రోజుల పాటు ఈ పోటీలు జరగనున్నాయి. తొలిరోజు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి పురుషులు, మహిళ జట్లు పాల్గొని క్రీడల్లో తలపడ్డారు. తొలుత డివైఎస్‌వో ఈ పోటీలను జెండాను ఎగురవేసి క్రీడాప్రాంగణంలో క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, ఆరోగ్యం, దేహదారుడ్యం మానవుడి ఆరోగ్య సమస్యలను అధిగమించవచ్చుని సూచించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి పొంగులేటి అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. క్రీడాప్రాంగణం క్రీడాకారులు, శ్రేయోభిలాషులతో కిక్కిరిసిపోయింది. ఇల్లందు క్రాస్ రోడ్డు నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు, వైరా రోడ్, బైపాస్ రోడ్డు మార్గంలో క్రీడలను తిలకించటానికి భారీగా రావడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. మూడు రోజుల పాటు ఖమ్మం సర్ధార్ పటేల్ స్టేడియంలో జరిగే ఈ కబడ్డీ పోటీలకు తెలంగాణలోని పలు జిల్లాలకు చెందిన పురుషులు, మహిళా క్రీడాకారులు తమ ప్రతిభా నైపుణ్యాన్ని ప్రదర్శించుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా మార్చ్‌ఫాస్ట్ చేసి పోటీల ప్రారంభానికి ముందు ఆనవాయితీగా హాజరైన పురుషులు, మహిళా క్రీడాకారులు పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పొంగులేటి జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను బాణాసంచాల వెలుగుల మధ్య పోటీల ప్రారంభానికి ముఖ్య అతిధులుగా హాజరైన నగర ప్రముఖులు కట్ చేశారు. పోటీలను వీక్షకులు ఆసక్తిగా తిలకించేందుకు చీర్ గర్ల్స్‌ను ఆహ్వానించారు. పోటీలు జరుగుతున్న సమయంఓల ఈ చీర్ గర్ల్స్ తమ ప్రదర్శనలతో వీక్షకులను కనువిందు చేయడంతో క్రీడాప్రాంగణం అంతా కిక్కిరిసిపోయింది. మ్యాట్‌పై జరిగే ఈ కబడ్డీ పోటీలు డే అండ్ నైట్ కొనసాగుతున్నాయి. ఈ పోటీలలో విజేతలుగా నిలిచే పురుషుల, మహిళల జట్లకు మొదటి విజేతకు ట్రోఫీతో పాటు రూ. లక్షను అందజేయనున్నారు. తర్వాత ఏడు స్థానాల్లో నిలిచిన వారికి కూడా నగదు హుమతులను అందజేస్తారు. పురుషుల, మహిళల విభాగాల వారీగా జరిగే ఈ పోటీలను పూల్స్ వారీగా నిర్వహిస్తున్నారు. పురుషుల జట్లు 10, మహిళల జట్లు 10 ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటున్నాయి. పురుషుల విభాగంలో పూల్ ఏలో మహబూబ్‌నగర్, మెదక్ జట్లు ఉన్నాయి. మహిళల విభాగంలో పూల్ ఏలో నల్లగొండ, మేడ్చల్, వరంగల్, అదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, పూల్ బిలో సూర్యాపేట, రంగారెడ్డి, ఖమ్మం, సిద్ధిపేట, హైదరాబాద్ జట్లు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మహిళా నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, డిసిసిబి మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, డైరెక్టర్లు తుళ్లూరి బ్రహ్మయ్య, ఐలూరి వెంకటేశ్వరరెడ్డి, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, కొణిజర్ల ఎంపిపి గోసు మధు, కార్పొరేటర్లు మలీదు జగన్, దొడ్డా నగేష్, మాజీ కార్పొరేటర్ చావా నారాయణ, మిక్కిలినేని నరేందర్, రామసాయం నరేష్‌రెడ్డి, కిమ్స్ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు చావా శివరామకృష్ణ, యరపనేని ప్రసాద్, గుమ్మా రోశయ్య, కొంగర జ్యోతిర్మయి, కీసర పద్మజారెడ్డి, శ్రీకళారెడ్డి, తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు క్రిష్టాఫర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం అధిక ధరలను నియంత్రించండి



**కామేపల్లి, అక్టోబర్ 28, (ప్రభాతవార్త):** కామేపల్లి మండల పరిధిలోని వైన్ షాపుల నిర్వాహకులు అదిక ధరలను మద్యం అధిక ధరలను విక్రయిస్తున్నారని వాటిని తక్షణమే నియంత్రించాలని కామేపల్లి గ్రామస్తులతో పాటు మండల వాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సింగరేణి ఎక్సైజ్ సీఐకి శుక్రవారం లిఖిత పూర్వకంగా విన్నవించారు. మండలంలో మద్యం షాపుల నిర్వాహకులు గ్రామాల్లో బెల్టు షాపులకు ఆటోల ద్వారా మద్యాన్ని ఒక్కొక్క బాటిల్‌కు రూ. 15చొప్పున అధికంగా వసూలు చేసూనత విక్రయిస్తున్నారని అన్నారు. అట్టి విషయాన్ని మండల సర్వసభ్య సమావేశాల్లో ప్రజా ప్రతినిధులు ఎక్సైజ్ అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఇప్పటికైనా తక్షణమే స్పందించి మద్యం అధిక ధరలను నియంత్రించాలని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేని ఎడల ఆందోళనలు నిర్వహిస్తామని4 హెచ్చరించారు. మద్యం అదిక ధర‌ల విక్రయాలపై జిల్లా ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. సీఐకు విన్నవించిన వారిలో సాగర్, శ్రీనివాస్, గణేష్, నగేష్, సుమన్, రవి, మణి తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో సీఐ ప్రత్యేక డ్రైవ్

**జూలూరుపాడు, అక్టోబర్ 28 - (ప్రభాతవార్త):** అసాంఘిక కార్యక్రమాలకు, ఆకతాయి చేష్టలకు, అదే విధంగా బైకులపై యువత పెద్ద పెద్ద ధ్వనులు చేస్తూ సెంటర్లలో విన్యాసాలకు పాల్పడుతూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే వారిపై కేసులు నమోదు చేయనున్నట్లు సీఐ వసంతకుమార్ తెలిపారు. శుక్రవారం రాత్రి మండలకేంద్రంలో సీఐ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ప్రజలందరూ శాంతియుతంగా మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పోటు గణేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## దుప్పి మాంసం పట్టివేత



**కల్లూరు, అక్టోబర్ 28, (ప్రభాతవార్త):** కల్లూరు మండల పరిధిలోని కొత్త బోడిమల్లె గ్రామంలో రహస్య సమాచారం మేరకు శుక్రవారం దుప్పి మాంసంను పట్టుకుని అందుకు సంబంధించిన వ్యక్తి అజ్మీర రమేష్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డిఆర్ఓ నాగమణి తెలిపారు. ఈ దాడిలో అటవీశాఖ సిబ్బంది భీమా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు

**పెనుబల్లి, అక్టోబర్ 28, (ప్రభాతవార్త)**



మండల పరిధిలోని రామచంద్రరావు బంజరలోని శ్రీ ఆంజనేయస్వామి విగ్రహం వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొన్న ఈ ఘటనలో కోండ్రుపాడు గ్రామానికి చెందిన బండి సత్యనారాయణ, తల్లాడ మండలం రామానుజవరం గ్రామానికి చెందిన కిన్నెర లక్ష్మయ్యలకు తీవ్ర గాయాలు కాగా వారిని చికిత్స నిమిత్తం పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

**మండలంలో వేర్వేరుగా ఆత్మహత్యాయత్నాలు...**

మండల పరిధిలోని పేరుకుంట గ్రామానికి చెందిన సోడే ప్రసాద్ అనే యువకుడు శుక్రవారం కలుపు మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అలాగే మండాలపాడు గ్రామానికి చెందిన కొరకొప్పుల స్వామి అనే వ్యక్తి ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వీరిరువురిని చికిత్స నిమిత్తం పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# నేరాలు-దారుణాలు

## చెల్లని చెక్కు కేసులో ఏడాది జైలుశిక్ష, రూ.2 లక్షల జరిమానా

**ఇల్లెందు, (ప్రభాతవార్త)** చెల్లని చెక్కు కేసులో ఏడాది జైలుశిక్ష, రూ.2 లక్షల జరిమానా విధిస్తూ ఇల్లెందు మెజిస్ట్రేట్ జానమంచి ముఖేష్ శుక్రవారం తీర్పు చెప్పారు. టేకులపల్లికి చెందిన వాంకుడోత్ లక్ష్మి తన అవసరాల కోసం రూ.2 లక్షలు అప్పుగా తీసుకొని ఇల్లెందుకు చెందిన వ్యాపారి మనోహర్ తివారికి రూ.2 లక్షల చెక్కు ఇచ్చింది. అట్టి చెక్ బౌన్స్ కావడంతో మనోహర్ తివారి కోర్టును ఆశ్రయించగా, కేసు విచారణ అనంతరం వాంకుడోత్ లక్ష్మికి పై విధంగా శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

## బొగ్గు లారీ ఢీకొని వ్యక్తి మృతి

**మణుగూరు క్రైమ్,అక్టోబర్ 28 (ప్రభాతవార్త):** మండలంలోని విజయనగరం ప్రధాన రహదారిపై శుక్రవారం బొగ్గు



లారీ ఢీకొని ద్విచక్ర వాహన దారుడు దశరథం (35)మృతి చెందాడు. పినపాక మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన పోతురాజు దశరథం వేలేరుపాడ్ పని నిమిత్తం వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో విజయనగరం నూతన పెట్రోల్ బంక్ వద్ద అతివేగంగా వచ్చిన బొగ్గులారీ నంబర్ (టిఎస్ 04 యుబి 8897) ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో దశరథం అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు లారీని పట్టుకున్నారు. మృతదేహం వద్ద కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతునికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు. సమాచారం అందుకున్న మణుగూరు ఎస్సై.పురుషోత్తం సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడి భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతదేహాన్ని పంచనామా చేసి మణుగూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు

**కామేపల్లి, అక్టోబర్ 28, (ప్రభాతవార్త):**



కామేపల్లిలో మాజీ ఖమ్మం పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పీఎస్ఆర్ యూత్ జిల్లా నాయకులు శేఖర్ యాదవ్‌ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అనంతరం డా॥ రచ్చ శ్రావణ్‌కుమార్, డా॥ లోహితతో కలిసి గర్భిణీ స్త్రీలకు, వృద్దులకు పండ్లు పంపిణీ చేశారు. పొంగులేటి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయల నాగశంకర్, బాదావత్ సురేష్, జి సాయి, పి ప్రసాద్, శ్రీకాంత్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## 30న యుటీఎఫ్ మండల మహాసభ

**కామేపల్లి, అక్టోబర్ 28, (ప్రభాతవార్త):** యుటీఎఫ్ కామేపల్లి మండల మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి వట్టికొండ శ్రీనివాసరావు శుక్రవారం కోరారు. ఈ నెల 30న ఖమ్మం యుటీఎఫ్ భవన్‌లో మహాసభకు అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో అనేక ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల్లో వేల సంఖ్యలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, పర్యవేక్షణ అధికారుల ఖాళీలు ఉన్నాయని, కానీ ప్రభుత్వం ఈ ఖాళీలను నింపే దిశగా ఆలోచన చేయకుండా తాత్సర్యం చేస్తుందని అన్నారు. పండిట్, పీఈటీల అప్‌గ్రేడేషన్ సమస్య, 317 జీవోతో నష్టపోయిన ఉపాధ్యాయుల సమస్య, సుదీర్ఘకాలంగా ప్రమోషన్లు బదిలీల కోసం ఎదురుచూస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. పెండింగు డీఏలను వెంటనే పరిష్కరించాలని మండల కార్యదర్శి సోమయాచారి, జక్కుల వెంకటేశ్వర్లు, వెంకటనర్సయ్య, నాగుల్ మీరా తదితరులు కోరారు.

## ముచ్చర్లలో డ్రైడే

**కామేపల్లి, అక్టోబర్ 28, (ప్రభాతవార్త):** కామేపల్లి మండల పరిధిలోని ముచ్చర్ల గ్రామ పంచాయితీ పరిధిలో డ్రై డే- ఫ్రైడే కార్యక్రమాన్ని సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. అనంతరం పారిశుధ్యం పై స్థానిక ప్రజలకు సర్పంచ్ అవగాహన కల్పించి పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది, పంచాయితీ సిబ్బంది, పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకులో విలేకరుల ముసుగులో అక్రమ వసూళ్లు

## పలువురు విలేకరులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**తిరుమలాయపాలెం, , (ప్రభాతవార్త):** మండల పరిధిలోని సుబ్లేడ్ గ్రామానికి చెందిన కొందరు విలేకరులు ముసుగులో అక్రమాలకు పాల్పడుతూ డబ్బులు డిమాండ్ చేసిన సంఘటన చోటు చేసుకుంది. పిండిప్రోలు గ్రామంలోని హెచ్‌పి పెట్రోల్ బంక్‌లో వర్కర్లకి 18సంవత్సరాలు నిండకముందే బంకులో విధులు నిర్వహిస్తున్నారని, కొందరు విలేకరులు శుక్రవారం మధ్యాహ్న సమయంలో విడియోలు, ఫోటోలు తీసి బంకు యాజమాన్యానికి పెట్టి బెదిరించిన సంఘటన చోటుచేసుకుంది. బంకు నిర్వాహకులు తుమ్మేటి రాజశేఖర్‌రెడ్డి తెలిపిన



వివరాలు ప్రకారం మీ బంకులో 18 సంవత్సరాల నిండని చిన్న పిల్లవాడిని పెట్టి బంకులో పనిచేస్తున్నారని యజమానితో చెప్పటం యజమానిపై రెవిన్యూ అదికారులు చెప్తానని బెదిరించి రూ. 12వేలు డిమాండ్ చేయగా ఇందులో పనిచేసునతన్న వర్కర్ భయపడి రూన. 6వేలు ఇవ్వగా ఆ విషయాన్ని బంకు



నిర్వాహకులకు తెలియజేయగా ఆయన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో పలు వ్యక్తులపై ఫిర్యాదు చేశారు. పోలీసులు ఈ విషయంపై దర్యాపునత చేస్తున్నట్లు తెలిపారు. బంకు నిర్వాహకులు మా దగ్గర 18సంవత్సరాలు నిండని వ్యక్తులు ఎవ్వరు పనిచేయడం లేదని యాజమాన్యం వారు తెలిపారు.

# కామేపల్లి పీహెచ్‌సీలో ఆకస్మికంగా సందర్శన

## జిల్లా వైద్యాధికారి డా॥ బి మాలతి

**కామేపల్లి, అక్టోబర్ 28, (ప్రభాతవార్త):** కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డా॥ బి మాలతి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులు, రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. వైద్యశాల నిర్వహణ, సిబ్బంది పనితీరు, రోగులకు అందిస్తున్న సేవలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం జిల్లా వైద్యాధికారి మాలతి మాట్లాడుతూ.... వైద్యశాలల్లో సాధారణ ప్రసవాల సంఖ్యను మరింతగా



పెంపొందించాలని కోరారు. వైద్యులు, సిబ్బంది నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించి ఆదర్శంగా నిలవాలని కోరారు. విధి నిర్వహణలో ఎంత మాత్రము నిర్లక్ష్యానినన ప్రదర్శించవద్దన్నారు. ఈ



కార్యక్రమంలో డా॥ రచ్చ శ్రావన్‌కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ కల్లూరి ఉమామహేశ్వరరావు, ఫార్మసిస్ట్ సిరాజ్ బేగం, ఏఎన్ఎం రమణ, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.




## బూర నర్సయ్యను మర్యాద పూర్వకంగా కలిసిన కేసగాని శ్రీనివాస్‌గౌడ్

<ins>బూర్గంపహాడ్ ప్రభాతవార్త:</ins>



మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్లో మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్ నివాసంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల సారపాకకు చెందిన బిజెపి ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి కేసగానీ శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నర్స గౌడ్, బిజేపీ గీత సెల్ కో కన్వీనర్ రాగులకిరణ్ కుమార్ గౌడ్, ఖమ్మం జిల్లా మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు మంద రామారావు గౌడ్ పాల్గొన్నారు.

## పొంగులేటి జన్మదినం సందర్భంగా రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

<ins>చర్ల, ప్రభాతవార్త :</ins>



ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు సందర్భంగా చర్ల టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నక్కినబోయిన శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పోలిన లంకరాజు, పీఏసీఎస్ డైరెక్టర్ ముమ్మినేని అరవింద్, సర్పంచ్‌లు కోరం నాగేంద్ర, పొడియం మురళి, పార్టీ సీనియర్ నాయకులు దొడ్డి తాతారావు, బ్రహ్మానందరెడ్డి, సీతాపతిరాజు, తడికల లాలయ్య, ఎస్‌డీ అజీజ్, మండల యూత్ కార్యదర్శి నెర్రబోయిన చంద్రశేఖర్, ఉద్యమ నాయకులు పటాన్ మహబూబ్, పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ పంజా రాజు, తోటమల్ల రవి, కొంబతిని రాము, రావుల కిషోర్, తడికెల బుల్లెబ్బాయి, అంబోజి సతీష్, కోంగూరి రాజా, సందీప్, సిద్ది సంతోష్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సారా స్థావరాలపై దాడులు

### -100 లీటర్ల సారా 30 డ్రమ్ముల బెల్లం ఊట ధ్వంసం

<ins>చర్ల, ప్రభాతవార్త :</ins>



చర్ల మండలంలోని మారుమూల తిప్పాపురం గ్రామంలో కుటీర పరిశ్రమగా సాగుతున్న నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ శాఖ మరియు పోలీసు శాఖ ఆధ్వర్యంలో సంయుక్త దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సారాకు ఉపయోగించే 30 డ్రమ్ముల పానకాన్ని వంద లీటర్ల నాటు సారాను ధ్వంసం చేశారు. ఇరువురి వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసు ఎక్సైజ్ శాఖ వారు జరిగిన దాడుల్లో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీ.ఐ సర్వేశ్వరరావు, సీఐ అశోక్, ఎస్సై వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎంపీ పొంగులేటి జన్మదిన వేడుకలు

<ins>బూర్గంపహాడ్ ప్రభాతవార్త:</ins>



ఖమ్మం మాజీ ఎంపీ తెరాస రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండల వ్యాప్తంగా శుక్రవారం ఆయన పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పొంగులేటి అభిమానులు తెరాస నాయకులు కార్యకర్తలు మండల కేంద్రంలో వారికి కేక్ కట్ చేసారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే సారపాకలో మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం అంజనాపురం గ్రామంలో జన సందోహం మధ్య శ్రీనన్న పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటి మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరెడ్డి, మాజీ ఎంపీపీ కైపు రోషి రెడ్డి, గుజ్జు క్రాంతిరెడ్డి, ప్రభాకర్ యాదవ్, వి.వి.బి.చారి, మొరంపల్లి బంజరు ఉపసర్పంచ్ కైపు లక్ష్మినారాయణరెడ్డి, సొసైటి వైస్ చైర్మన్ ఆవుల నాగిరెడ్డి, మారం శ్రీనివాసరెడ్డి, ఎడమకంటి పిచ్చిరెడ్డి, ఎడమకంటి రోశిరెడ్డి, చిప్పరాజు, అబ్దుల్ ఘని, గాయకుడు నల్లమోతు సురేష్, పుట్టి వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్ బత్తుల రామకొండరెడ్డి, మాజీ ఎంపిటిసి జక్కం సర్వేశ్వరావు, వెంకటేశ్వరరెడ్డి, బూసిరెడ్డి వెంకటేశ్వరరావు, గాదే వెంకటేశ్వర్ రెడ్డి, సేవాలాల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి




<ins>దుమ్ముగూడెం, ప్రభాతవార్త :</ins>

గిరిజన సంక్షేమ శాఖలో చాలా సంవత్సరాలుగా అపరిస్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని కే.రేగుబల్లి ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం జరిగిన టిపీటీఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. గిరిజన సంక్షేమ శాఖలో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు షెడ్యూల్ విడుదల చేయాలని, కన్వర్టడెట్ ఆశ్రమ పాఠశాలలకు రెగ్యూలర్ ఉపాధ్యాయుల పోస్టులు మంజూరు చేసి స్పెషల్ టిఆర్‌టీ ద్వారా ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, గిరిజన సంక్షేమ శాఖకు కామన్ సర్వీసు రూల్స్ రూపొందించి ఉపాధ్యాయులకు వారి దమాషా ప్రకారం డిప్యూటీ డైరెక్టర్ డీటీడీవో, ఏవో ఏటిడివో, గ్రేడ్ 1 హెడ్‌డబ్ల్యూవో తదితర పదోన్నతులు ఇవ్వాలని, 2018 నుండి ఇప్పటి వరకు దశల వారీగా తొలగించబడిన సిఆర్‌పీలను విధులలోకి తీసుకోవాలని, టీఆర్‌సీ 2020 ప్రకారం సిఆర్‌పీలకు 12 నెలల కనీస వేతనం చెల్లించి వారిని రెగ్యులర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నెల 29న ఐటిడిఏ భద్రాచలం ముందు జరిగే నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి.రవి, కే.జోగారావు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ పొంగులేటి జన్మదిన వేడుకలు

<ins>దుమ్ముగూడెం, ప్రభాతవార్త :</ins>



ఖమ్మం మాజీ ఎంపీ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టిన రోజు వేడుకలను దుమ్ముగూడెం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. ఈసందర్భంగా ఆ పార్టీ మండల అధికార ప్రతినిధి ఎం.డీ.జానిపాషా, ఉపాధ్యక్షులు తునికి కామేశ్వరరావు, సోషల్ మీడియా కార్యదర్శి తోట రమేష్‌లు మాట్లాడుతూ .. నిరంతరం కార్యకర్తల బాగోగులు చూస్తూ పదవుల కంటే ప్రజాసేవే లక్ష్యం నిరంతరం పనిచేస్తున్న గొప్ప నాయకుడు పొంగులేటి అని కొనియాడారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్ డా.తెల్లం వెంకట్రావు ఆదేశాలతో మాజీ ఎంపీ పొంగులేటి జన్మదిన వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సాహల నడుమ నిర్వహించారు. ఈకార్యక్రమంలో కల్లూరి ఆదినారాయణ, జుంజూరి జైసింహా, బీసీ సెల్ అధ్యక్షులు కొమ్ము రంజిత్‌కుమార్, ఆ పార్టీ మండల యూత్ అధ్యక్ష, కార్యదర్శులు లంకా శివ, వెంకటేష్, సర్పంచ్‌లు సోడి జ్యోతి, సీతారాం, ఎంపీటీసీ తిరుపతిరావు, కొండపల్లి పద్మ, పొడుతూరి నాగరాజు, శ్రీధర్, రబ్బానీ, అర్జున్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పాలనకు చరమగీతం పాడేందుకే రాహుల్‌జోడో పాదయాత్ర

<ins>దుమ్ముగూడెం, ప్రభాతవార్త :</ins>



కేంద్రంలో బిజేపీ అరాచక పాలనను చరమగీతం పాడేందుకు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్‌గాంధీ భారత్‌జోడో పాదయాత్రను చేపట్టినట్లు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కనుబుద్ధి దేవా అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆదేశాలతో మండల కాంగ్రెస్ అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల పరిధిలోని కే.లక్ష్మీపురం గ్రామంలో భారత్ జోడో పాదయాత్ర వాల్‌పోస్టర్‌లను కాంగ్రెస్ కార్యకర్తలు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు కనుబుద్ధి దేవా మాట్లాడుతూ .. వచ్చే ఎన్నికలలో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల వల్ల పేద ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెపుతారని ఆయన జోష్యం చెప్పారు. ఈ సందర్భంగా కే.లక్ష్మీపురం గ్రామంలో పాదయాత్రను నిర్వహించారు.

# ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు

***మధిర టౌన్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :***
ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు తెరాస రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం మధిర పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీకి చెందిన జిల్లా



స్థాయి నాయకులు డా॥ కోటా రాంబాబు, మొండితోక సుధాకర్, చెరుకూరి నాగార్జున యన్నం కోటేశ్వరరావులతో పాటు ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో వేడుకలు కొనసాగాయి. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పొంగులేటి జన్మదిన కేకును ఆ పార్టీ సీనియర్ నాయకులు అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్, డా॥ కెవి ఆర్ రాంబాబు, మొండితోక సుదాకర్, నాగార్జున భోగ్యం ఇందిరా గత పాటు పలువురు కట్ చేశారు. అనంతరం పట్టణంలో మోటార్



సైకిల్ ర్యాలీని నిర్వహించి స్దానిక రెడ్డి గార్డెన్స్ కళ్యాణ మండపంలో డా॥ కెవిఆర్ జనరల్ ఆస్పత్రి ఆద్వర్యంలో భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో పట్టణంలోని వసంతమ్మ సేవాసదనంలో అన్న వితరణ ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.... రాజకీయాలకతీతంగా ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలపై స్పందిస్తూ ప్రజా ప్రతినిధిగా తెరాస పార్టీ అభివృద్ధి కోసం బాధ్యతగా లక్ష్యం దిశగా పని చేస్తున్న వ్యక్తి నాయకుడు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆత్మీయ ఆదరాబి మానాలతో శ్రీనన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం ఆయనకు ప్రజల్లో ఉన్న గుర్తింపుకు నిదర్శనమని అన్నారు. పార్టీలో ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా నేనున్నా అనే భరోసాని కల్పించడంలో ఆయనకు ఆయనే సాటిగా మారారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

**ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు**



***బోనకల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :***
ఖమ్మం బస్టాండ్ సెంటర్‌లో ప్రొపెసర్ జయశంకర్ విగ్రహం వద్ద శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మనేని కృష్ణ, బోనకల్ గ్రామ సర్పంచ్ భూక్యా సైదానాయక్, తమ్మారపు బ్రహ్మయ్య, తోటకూర వెంకటేశ్వరరావు, కోహినేని ప్రదీప్, చంద్ర కృష్ణ, గొడుగు కృష్ణ, కన్నీరు సురేస్, బీరెల్లి కృష్ణ, బీరెల్లి వాసు, రేగళ్ళ వీరయ్య, బంధం తిరుపతిరావు, బోయినపల్లి మురళి, ఊటుకూరు బాలకృష్ణ, దావీదు కొరివి సురేష్, మామిళ్ళ కృష్ణయ్య, ఎస్‌కె భాష, ఎస్‌కె మస్తాన్, సాయం, బొడ్డు బోయిన సతీష్, గాలి కృష్ణ పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో జగ్జీవన్‌రావ్ ఆశయాలతో ఎదగాలి

***చింతకాని, అక్టోబర్ 28, ప్రభాతవార్త :***
ప్రతి ఒక్కరు అంబేద్కర్ స్పూర్తితో జగ్జీవన్‌రావ్ ఆశయాలతో ఎదగాలని టీఆర్ఎస్ జిల్లా నాయకులు కోటా రాంబాబు శుక్రవారం పేర్కొన్నారు. మండల పరిధిలో నాగులవంచ గ్రామం జగ్గమ్మ సెంటర్ కూడలిలో ఏర్పాటు చేసిన అంబేద్కర్, జగ్జీవన్ రావుల విగ్రహివిష్కరణ చేశారు. ఈ సందర్బంగా రాంబాబు మాట్లాడుతూ... ప్రతి మనిషికి కత్తిలాంటి పదునైన ఆయుదమైన ఓటు హక్కును కల్పించి భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి చట్టాలను రూపొందించి మనుషులంతా సమానమే అని చెప్పిన మహానుభావుడు డా॥ బిఆర్ అంబేద్కర్ అని ఆయన అన్నారు. అట్లాగే బాబు జగ్జీవన్‌రావు కూడా సమాజానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఎన్నో విధాలుగా



సహాయాన్ని అందిస్తూ ఉన్నటువంటి మహానుభావుడు జగ్జీవన్‌రావు అన్నారు. అలాంటి మహానుభావులు విగ్రహాలను మన తరతరాలను గుర్తుండేలా గ్రామ నడిబొడ్డున ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ఆనాడు రాజ్యాంగంలో రాసిన విధంగా ఈనాడు చింతకాని మండలంలో ఉన్నటువంటి దళితులందరికి దళిత బందు ద్వారా రూ. 10లక్షలు కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చి దళితులను లక్ష అధికారులుగా చేయడం జరిగిందని అన్నారు. ఆనాడు రిజర్వేషన్ల ప్రకారం ఇప్పుడు తెలంగాణ ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం ద్వారా పథకాలు అందుతున్నాయన్నారు. అలాంటి మహానుభావులు ద్వారానే ఇది సాధ్యపడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వంగూరు ఆనందరావు, బీఎస్పీ మండల కన్వీనర్ దారెల్లి రమేష్, నాగులవంచ, రైల్వే కాలనీ, సీతంపేట సర్పంచ్‌లు ఆలస్యం నాగమణి, పరిటాల యలమంద, నారపోగు కొండల్ ఎంపీటీసీ సభ్యురాలు మునుకుంట్ల నాగరత్నం, గ్రామ పెద్దలు గురిజలా జకరయ్య, కంచర్ల కోటేశ్వరరావు, పాము రాము, కొల్లిబాబు, రమేష్, పాము ఏసు, తదితరులు పాల్గొన్నారు.

# ఎపర్ట్ సంస్ధ ఆద్వర్యంలో బాల సభ

***బోనకల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :***
బోనకల్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎఫర్ట్ సంస్థ ఆద్వర్యంలో బాల సభను ఎఫర్ట్ సంస్థ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ సురేష్ శుక్రవారం నిర్వహించారు. జిల్లా బాలల సంరక్షణ అధికారిని విష్ణువందన పిల్లలలో నాయకత్వ లక్షణాలు ఏలా పెంపొందించు కోవాలి...? సామాజిక బాధ్యతలైన పర్యావరణ పరిరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత, పిల్లలు మానసికంగా, శారీరకంగా అభివృద్ధి చెందడంలో తీసుకోవాల్సిన పోషకాహార అంశాలను కూలంకుషంగా వివరించారు. పిల్లలు ఏదైనా అవంతరాలు ఎదుర్కొన్నప్పుడు పిల్లల యొక్క హక్కులను భంగం కలిగే పరిస్దితులను ఎదుర్కొన్న లేదా చూసినా లేదా వారి సమూహంలో ఎక్కడైనా జరుగుతున్నట్లయితే ఏ విధంగా స్పందించాలి. మొదలగు విషయాలు వివరించారు. పిల్లలు ఎదుర్కొనే వివిధ రకాలైన సమస్యల గురించి, వాటి పైన పిల్లల్లో ఉన్నటువంటి అవగాహనను పిల్లల చేత తెలియజేసి అవగాహన కల్పించారు. సంస్ద ప్రాజెక్టు డైరెక్టర్ కే విజయకుమార్ తమ సంస్థ కై అనే సంస్థ సహకారంతో పిల్లల యొక్క సర్వతో ముఖాభివృద్ధి కొరకు బోనకల్ మండ లంలో 5గ్రామాలలో క్రైం సంస్థ సహకారంతో యాక్టీవీటి లెర్నింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి జీవన నైపుణ్యాలను నేర్పిస్తామని తెలిపారు. అంగన్వాడీ సూపర్‌వైజర్ రమా మండల పరిధిలోని అంగన్వాడీ టీచర్లందరూ తమ శక్తి వంచన లేకుండా ఎఫర్ట్ సంస్థ సభ్యులతో కలిసి మండలాన్ని బాలల స్నేహపూర్వక మండలంగా



అభివృద్ధి చేయడంలో తమ సహకారం ఉంటుందని తెలిపారు. ఎపర్ట్ సంస్థ కో ఆర్డినేటర్ సురేష్ మాట్లాడుతూ. ˇ బాలసభ నిర్వహణ పిల్లల చేతుల్లోనే ఉండటం వల్ల వారిలో జీవన నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు ఏర్పడి పిల్లల యొక్క శారీరక,మానసిక అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇన్‌చార్జీ హెచ్ఎం విజయలక్ష్మి, టీచర్లు శ్రీను, రాఘువాచారి, ఫిజికల్ డైరెక్టర్ శ్రీను, యశోద, స్రవంతి, నాగమణి, పద్మ, రమాదేవి, కరుణ, రాణి, నర్సమ్మ, గురవమ్మ, బుజ్జి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌ఎస్‌ను తనిఖీ చేసిన అధికారులు

***కొత్తగూడెం, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:***
విజిలెన్స్, ఎన్ఫోర్స్‌మెంట్ టీం వరంగల్ ఆధ్వర్యంలో పాల్వంచలోని జీసీసీ మండల లెవల్ స్టాక్ పాయింట్ (ఎంఎల్ఎస్)ను తనిఖీ చేశారు. గోడౌన్‌లోని స్టాక్‌లో తేడాలను గుర్తించారు. పాల్వంచ డీటీ సమక్షంలోనే స్టాక్‌ను లెక్కించగా పీడీఎస్, ఎండీఎం బియ్యం నిల్వలో తేడాలను గుర్తించారు. పీడీఎస్ బియ్యంలో 394.33 క్వింటాల్ తక్కువగా ఉన్నాయని, ఎండీఎం బియ్యంలో 80.13 క్వింటాల్ ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. పాల్వంచ ఎంఎల్ఎస్ పాయింట్ అధికారిని సస్పెండ్ చేసి క్రిమినల్ కేసు పెట్టమని జిల్లా మేనేజర్‌ను ఆదేశించారు. పీడీఎస్ బియ్యంలోని 394.33 క్వింటాళ్లలో తేడా ఉన్న బియ్యం రెట్టింపు విలువను రికవరీ చేయడం జరుగుతుందన్నారు.




## ప్రభాకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



***చింతకాని, అక్టోబర్ 28,, ప్రభాతవార్త :***
మండల పరిధిలో కోమట్లగూడెం గ్రామానికి చెందిన సూరంపల్లి ప్రభాకర్ కుటుంబానికి రూ. 25వేలు ఆర్దిక సహాయాన్ని అందించడం జరిగిందని ఎంపీడీవో తేటూరు శ్రీనివాసరావు తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో గత కొద్ది సంవత్సరాలుగా సీనియర్ మేటుగా పనిచేస్తూ అనారోగ్యం కారణంగా అకాల మరణం పొందడంతో వారి కుటుంబ పరిస్దితి దారుణంగా తయారైందని,వారి కుటుంబానికి ఎవరికి తోచినంత వారు రూ. 25వేలు పోగుచేసి ప్రభాకర్ తల్లికి అందజేశామన్నారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన పథకాలు ఏమైనా ఉంటే వాటిని అందేలా చేస్తామని ఎంపీడీవో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, పంచాయితీ కార్యదర్శులు కొండపల్లి అనిల్‌కుమార్, సిహెచ్ మహేష్, ఎన్ రాధాకృష్ణ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



***బోనకల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :***
మాజీ ఏసీపీ అధ్యక్షులు యువనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రను జయప్రతం చేయాలని శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ భారత్ జోడో యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రంమలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు, పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్‌కుమార్, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ జమాలుద్దీన్, ఎస్సీ సెల్ నాయకులు ప్రేమ్‌కుమార్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్రునాయక్, యువత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్ విధానాన్ని రద్దు చేయండి



***బోనకల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :***
సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని బోనకల్ లో సంతకాల సేకరణను చేఎట్టారు. యుటీఎఫ్ మండల అధ్యక్షులు బి ప్రీతం, మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ మాట్లాడు తూ.... సీపీఎస్ విదానాన్ని రద్దు చేయాలని దేశ వ్యాప్తంగా ఎస్టీఎఫ్ఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టడం జరుగుతుందని, ఈ సంతకాల సేకరణ పూర్తయిన తర్వాత రాష్ట్రపతికి సంతకాలతో కూడిన మెమోరాం డాన్ని ఇస్తామన్నారు. దేశంలో కొన్ని రాష్ట్రాల్లో సీపీఎస్‌ను రద్దు చేశాయని, అదే విధంగా దేశంలోని మిగతా రాష్ట్రాల్లో, మన తెలంగాణ రాష్ట్రంలో కూడా సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి జీపీఎస్ విదానాన్ని అమలు పరచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో చలపతిరావు జ్ఞానేశ్వరచారి, హరిప్రసాద్, రమేష్, సౌభాగ్య లక్ష్మీ, పద్మజ, గోపాలరావు, శ్రీనివాస రావు, సురేష్, రామారావు,సదాబాబు,కోటయ్యు, లవకుశ పాల్గొన్నారు.




## ఉపాధ్యాయులు ప్రిపేర్ అయి పాఠ్యాంశాలు బోధించాలి: డీఈవో

*చంద్రుగొండ, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:*



ఉపాధ్యాయులు ప్రిపేర్ అయి పాఠ్యాంశాలు బోధించాలని డీఈవో సోమశేఖరశర్మ అన్నారు. చంద్రుగొండ మండలంలో తొలిమెట్టు మండల స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాఠ్యపుస్తకాలపై ఉపాధ్యాయులు అవగాహన కలిగి ఉండాలని, సింగిల్ టీచర్ కూడా అన్ని సబ్జెక్టులు బోధించాలని, ఒక తరగతి అన్ని సబ్జెక్టులు ఒకే ఉపాధ్యాయుడు బోధించవద్దన్నారు. తరగతి గదిలో స్పోకెన్ ఇంగ్లీస్ వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజశేఖర్, మండల మానిటరింగ్ ఆఫీసర్ సంజీవరావు, ఎంఈవోలు, కాంప్లెక్స్ హెచ్ఎం ఆనంద్, వెంకటరమణ పాల్గొన్నారు.

# మండలంలో ప్లెక్సీలు లేపిన దుమారం

**- కావలనే ఎమ్మెల్యేను దూరం చేస్తున్నటుల్ల ఆరోపణలు**

*ములకలపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త :* మాజీ ఎంపీ పొంగిలేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్లెక్సీలలో సాక్షత్తు స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఫోటో లేకపోవడం మండలంలో చర్చనీయంశంగా మారింది. శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు నాగళ్ళ వెంకటేశ్వరరావు, మాజీ జట్పీటీసీ బత్తుల అంజి ఆద్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా పెద్దఎత్తున్న జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ప్లెక్సీలు ఎర్పాటు చేశారు. ఆ ప్లెక్సీలలో స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఫోటో లేకపోవడంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆయన అభిమానులు తీవ్ర నిరుత్సహనికి గురైయ్యరు.



గతంలో శ్రీనివాసరెడ్డి పర్యాటనలతో పాటు ఏ కార్యక్రమం జరిగిన ఎర్పాటు చేసిన ప్లెక్సీలలో ఎమ్మెల్యే మెచ్చా ఫోటోలు ప్రధానంగా వాడేవారు. ఇటీవల అశ్వరావుపేట నియోజకవర్గ సీటు ఆశిస్తున్న జారె ఆదినారాయణ శ్రీనివాసరెడ్డి వర్గంలో చేరడం కారణంగానే జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్లెక్సీలలో మెచ్చా ఫోటో పెట్టలేదని బీఆర్ఎస్ నాయకులు, రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉండగా మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో ఎర్పాటు చేసిన కేకు కట్టింగ్ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీపీ మట్ల నాగమణితో పాటు స్థానిక ఎంపీటీసీ మెహరమణి, బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు హజరైయ్యారు. అక్కడ సైతం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఫోటో లేకపోవటం వారు కూడా ప్రశ్నించకుండా మౌనంగా ఉండటంపై ఎమ్మెల్యే అనుచరులు జన్మదిన వేడుకల కార్యక్రమంపై ఆరాతీస్తున్నట్లు తెల్సింది. పొంగిలేటి జన్మదిన వేడుకల విషయంపై స్థానిక ఎమ్మెల్యే ఫోటో లేకుండా విస్మరించడంపై బీఆర్ఎస్ శ్రేణులు మెచ్చా అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# వందనపు సత్యనారాయణను పరామర్శించిన జిల్లా నాయకులు



*జూలూరుపాడు, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:* జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు వందనపు సత్యనారాయణపై జరిగిన దాడి అనంతరం హైదరాబాద్ ఆస్పత్రిలో ఆపరేషన్ అనంతరం స్వగృహం కాకర్ల గ్రామానికి వచ్చిన తరువాత వారిని జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు చారుగుండ్ల శ్రీనివాస్, పల్లెర్ల చంద్రశేఖర్, చింతల వినోద్‌కుమార్, పల్లపోతు శ్రీనివాస్, ఇల్లెందుల వెంకటేశ్వర్లు, భద్రాచలం నియోజకవర్గం చైర్మన్ ఉడతా నగేష్‌కుమార్, కొత్తగూడెం నియోజకవర్గ ఇంచార్జి కూర శ్రీధర్, భద్రాచలం కొంజర్ల ఉమామహేశ్వరరావు, కొత్తగూడెం ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి రేపాక రాజమనోహర్, సుజాతనగర్ కొండూరు సందీప్, జూలూరుపాడు మండల ఆర్యవైశ్య ప్రముఖులు మహంకాళి గోపాలకృష్ణ, కంచర్ల రామారావు, సీమకుర్తి కేశవరావు, వందనపు కమలాకర్‌రావు, ఉడత సూర్య ప్రకాశరావు, చిట్లూరి మహేష్, వేముల నాగేశ్వరరావు, బండారు వెంకటేశ్వర్లు, ఉడతా కృష్ణారావు, జగదీష్, కొదుమూరి కరుణాకర్, దూపకుంట్ల సత్యనారాయణ, చిట్లూరి నరసింహారావులు పరామర్శించారు.

# లంచం ఇస్తేనే లైన్‌మెన్లు పనిచేస్తున్నారు

**- లంచం ఇవ్వలేదని కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్న వైనం**

**- పట్టించుకోని సంబంధిత అధికారులు**

**- లైన్‌మెన్లు లంచం అడుగుతున్నారని మీడియాని ఆశ్రయించిన బాధితుడు**

*చంద్రుగొండ, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:* విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న కొందరు లైన్‌మెన్‌లు లంచాలకు అలవాటు పడి బరితెగించి పైసలు ఇస్తేనే పనిచేస్తాము లేదంటే నిబంధనలు వర్తిస్తాయి అంటూ మండలంలో కొందరు లైన్‌మెన్లతో పాటు వారి కింద పనిచేసే ప్రైవేట్ వ్యక్తులు ప్రజల నుంచి అందిన కాడికి దోచుకుంటున్నారు అని వార్తలు వస్తున్నాయి. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ఆ లైన్‌మెన్ ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్లుగా ఉంది. అందుకు ఉదాహరణ సాక్షాత్తూ ఓ రిపోర్టర్ ముందే స్థానిక ఏఈకు ఆ లైన్‌మెన్ పేరుతో సహా చెప్పి ఆ లైన్‌మెన్ తమను లంచం ఇవ్వాలని అడిగాడని, అది ఇవ్వకపోవడంతో రెండు నెలలు తిప్పుకుంటున్నాడని అంటూ ఏఈకి తెలిపినా పట్టించుకోకపోవడం చూస్తే కొందరు డబ్బులు వసూలు చేసే మాట వాస్తవమే అని మండలంలో విద్యుత్‌శాఖ అధికారులపై సర్వత్రా విమర్శలు వినపడుతున్నాయి. ఇదేదో మారుమూల గ్రామంలో జరిగిందని అనుకుంటే పొరపాటు పడినట్లే... సాక్షాత్తు చంద్రుగొండ విద్యుత్ కార్యాలయానికి కూతవేటు దూరం అంది ప్రధాన సెంటర్ ఎస్సీ బాలుర వసతి గృహం ఎదురుగా జరిగింది. వివరాల్లోకి వెళ్తే...



చంద్రుగొండ మండలం చంద్రుగొండ పంచాయతీలోనే ఎస్సీ బాలుర వసతి గృహం సందులో సిరి మామిళ్ల కిరణ్ అనే అతను కులాంతర వివాహం చేసుకొని ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. తన నివాస గృహానికి విద్యుత్ మీటర్ కోసం ఆ ఏరియా లైన్‌మెన్‌ను సంప్రదించగా మీటరు కావాలంటే ఆరువేల రూపాయలతో పాటు అదనంగా వెయ్యి రూపాయలు ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు. అందుకు కిరణ్ అసలు మీటర్ కాస్ట్ ఎంత అని అడిగినా తనకు అవి అన్ని నీకు అవసరం లేదు... మేము అడిగిన అన్ని డబ్బులు ఇస్తే చాలు మీకు మీటర్ వస్తుంది... లేదంటే నిబంధనలు వర్తిస్తాయంటూ హుకుంజారీ చేశాడు. లేదంటే నీకు ఎలా మీటర్ వస్తుందో చూస్తా అంటూ రెండు నెలలుగా ఆయన చుట్టూ తిప్పుకుంటూ కిరణ్‌ని మానసికంగా హేళనగా మాట్లాడటంతో చేసేదేమీ లేక కిరణ్ గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు తమ బాధని ధరఖాస్తు రూపంలో చెప్పుకున్నాడు. అక్కడ నుంచి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక ఏఈని దీనిపై వివరణ ఇవ్వాల్సిందిగా ఆదేశాలు జారీ చేయడంతో ఏఈ ఆయన పరిశీలించకుండానే అదే ఏరియా లైన్‌మెన్‌లు పంపగా వారు కిరణ్ మీద భగ్గుమన్నారు. నీ సంగతి చూస్తామంటూ మాపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తావా అంటూ అప్పటికే ఆ ఇంటికి రెండు మీటర్లు ఉన్నట్లు తప్పుడు సమాచారం ఇవ్వడంతో ఏఈ కాస్త ఆ ఫైల్‌ను పక్కనపెట్టినాడు. కిరణ్ చేసేదేమీ లేక ప్రభాతవార్త ముందు తన బాధను వెళ్లబోసుకున్నాడు. వివరణ కోరేందుకు కిరణ్‌తో పాటు స్థానిక ఏఈ వద్దకు వెళ్లినా రిపోర్టు ముందే ఏఈకి మీ లైన్‌మెన్లను మీటర్ డబ్బులతో పాటు అదనంగా లంచం అడుగుతున్నారు అని కిరణ్ ఫిర్యాదు చేశాడు. అయినా పట్టించుకోకుండా మాట దాటేసి కిరణ్ గ్రీవెన్స్‌లో ధరఖాస్తు చేయడం జరిగిందని, దాన్ని పరిశీలించాల్సిందిగా సిబ్బందిని పంపించగా అప్పటికే రెండు మీటర్లు ఉన్నట్లు తెలపడం జరిగిందన్నారు. వాస్తవం తెలియాలంటే నేనే స్వయంగా వెళ్లి పరిశీలిస్తా అని చెప్పి 15 రోజులు గడుస్తున్నా పరిశీలించకపోవడంతో ఫోన్ చేయగా రెండు రోజుల క్రితం వచ్చి చూసినా ఏఈ కిరణ్‌కి వెంటనే మీటరు ఇవ్వాల్సిందిగా సిబ్బందికి తెలిపి కూడా ఇది జరిగి కూడా ఐదు రోజులు కావస్తుందని కిరణ్ తెలిపారు.




ఇది ఇలా ఉండగా మండలంలోని విద్యుత్ అధికారులను వివిధ సమస్యల కోసం మండలంలోని ప్రజలు ఫోన్‌లో సంప్రదించగా స్పందించకపోవడంతో పాటు ఫోన్‌లో కూడా సరైన సమాధానం చెప్పకుండా ఫోన్ స్విచ్చాఫ్ చేసుకోవడం చేస్తున్నారని అలానే ఆ శాఖలో కొందరు మండలంలో వసూలుకు పాల్పడుతున్నట్లు వస్తున్న వార్తలు నిజమే కానీ బహిరంగంగానే చర్చించుకోవడం గమనార్హం. ఇలాంటి అధికారులు డబ్బులు వసూలు చేయడంతో గత కొన్ని సంవత్సరాల క్రితం ఏసీబీకి ఇదే శాఖలో ఏఈని పట్టించిన సందర్భాలు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. ఇలాంటి వారిని ఎవరో ఒకరు ఏసీబీకి పట్టించడం ఖాయమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.



**- లంచం ఇస్తేనే పనిచేస్తారు : బాధితుడు కిరణ్**

నా భార్య పేరుమీద మీటర్ కోసం మా ఏరియా లైన్‌మెన్ ను సంప్రదించగా అతను మీటర్‌కి రూ.6 వేలు అదనంగా వెయ్యి రూపాయలు ఇస్తేనే మీటరు తెచ్చి నేను పెడతా అన్నాడు. అదేంటి రూ.2500 అని అడిగితే ఆ ఖర్చులు ఈ ఖర్చులు అంటూ చెప్పు అడిగినంత ఇవ్వకపోతే నీకు మీటర్ ఎలా వస్తదో చూస్తా అన్నాడు. అతను అడిగిన డబ్బులు ఇవ్వకపోవడంతో రెండు నెలల నుంచి మీటర్ కోసం తమ చుట్టూ, కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసిన ఇలాంటి అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, నాకు మీటర్ ఇప్పించాలని కోరాడు.

# ఎస్పీ కార్యాలయంలో ఆన్‌లైన్ పోలీస్ ఓపెన్‌హౌస్

## - ఏఆర్ అడిషనల్ ఎస్పీ డి.శ్రీనివాసరావు

కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 28 - ప్రభాతవార్త: పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా ఎస్పీ వినీత్ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆన్‌లైన్ ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఏఆర్ అడిషనల్ ఎస్పీ డి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ ఓపెన్‌హౌస్ నిర్వహించడం





జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఆమట్లాడుతూ... విధి నిర్వహణలో అమరులైన పోలీసులను స్మరించుకునేందుకు ప్రతీ ఏటా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు నిర్వహిస్తామని, అందులోభాగంగా జిల్లా వ్యాప్తంగా విద్యార్థినీ, విద్యార్థులకు ఓపెన్‌హౌస్ ప్రదర్శన ఏర్పాటు చేయడమైందని అన్నారు. పోలీస్‌శాఖలో ఉపయోగించే ఆయుధాల పనితీరుపై అవగాహన కల్పిస్తూ నేర దర్యాప్తు విధానం తదితర దృశ్యాలను ప్రజలకు తెలియజేయడానికి విద్యార్థుల సందేహాలను ఓలీస్ అధికారులు నివృత్తి చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో సుమారు 50 పాఠశాలల నుంచి 750 మందికి పైగా విద్యార్థులు ఆన్‌లైన్ ఓపెన్ హౌస్‌లో పాల్గొన్నారు. ఈ



కార(య)క్రమంలో ఏఆర్ డీఎస్పీ కేవీఆర్ సత్యనారాయణ, అడ్మిన్ ఆర్ఐ దామోదర్, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.




## పాలవాగు గ్రామంలో మెడికల్ హెల్త్ క్యాంపు

చుంచుపల్లి, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:



మండలంలోని పాలవాగు గిరిజన గ్రామంలో అమృత మల్టీ స్పెసాలిటీ అండ్ క్రిటికల్ కేక్ ఆస్పత్రి, హ్యాపీ టూ హెల్ప్ యూ ఫౌండేషన్ సహకారంతో శుక్రవారం మెడికల్ హెల్త్ చెకప్ నిర్వహించారు. అమృత ఆస్పత్రిక వైద్యులు డాక్టర్ ఇరుకు బాబురావు, ఫౌండేషన్ ప్రతినిధులు కలిసి ఈ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ గ్రామంలో నివసిస్తునర్న కుటుంబాల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని వారికి రక్త పరీక్షలు, మందులు, బీపీ చెక్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సందీప్, నవీన్, లెంటిల్, ఉదయ్, సుధీర్, అనీల్, వినయ్, రవితేజ, ఇమ్ము, ధీరజ్, లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపీ పొంగులేటి జన్మదిన వేడుకలు

జూలూరుపాడు, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:



మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను వైరా నియోజకవర్గ నాయకులు ధరావత్ రాంబాబు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శ్రీనివాసరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పొంగులేటి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయన రాజకీయ భవిష్యత్తు మరింత సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

## ఒక్కరోజు జీతాన్ని నిలిపివేయండి : డీఈవో

జూలూరుపాడు, అక్టోబర్ 28 - ప్రభాతవార్త: విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉపాధ్యాయుల ఒక్కరోజు జీతాన్ని నిలిపి వేయాలని డీఈవో సోమశేఖరశర్మ ఎంఈవోను ఆదేశించారు. శుక్రవారం డీఈవో మండలంలోని అనంతారం ప్రాథమికోన్నత పాఠశా లను సందర్శించారు. ఉపాధ్యాయులు పాఠశాల సమయం పూర్తికాకముందే పాఠశా లను మూసివేయడం జరిగిందని గుర్తించి సదరు ఉపాధ్యాయుడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు ఉపాధ్యాయుడి ఒకరోజు వేత నాన్ని నిలిపివేయాలని ఎంఈవోకు సూచించారు.

## ఇసుక మాఫియాకు ఎస్సై హెచ్చరిక

పాల్వంచ క్రైం, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:



పాల్వంచ ఇసుక అక్రమ రవాణా చేసే ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ తెలిపారు. ఆరు నెలల పాటు ట్రాక్టర్లు నడపకూ దదని, అలా నడిపితే వారిపై ఆరు నెలలు జైలుశిక్ష, రూ.లక్ష జరిమానా విధించిను న్నట్లు చెప్పారు. బైండోవర్ కేసులు నమోదు చేసిన 20 మందిని తహసీల్దార్ రంగా ప్రసాద్‌కు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

## ఆకతాయిల ఆగడాలను అరికట్టేందుకు స్పెషల్ టాస్క్‌ఫోర్స్ బృందాలు ఏర్పాటు

కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 28 - ప్రభాతవార్త: సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా రాత్రి వేళల్లో మద్యం సేవించి రోడ్లపై తిరిగే ఆకతాయిలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా స్పెసల్ టాస్క్‌ఫోర్స్ టీములను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ వినీత్ తెలిపారు. మద్యం సేవించి ఇష్టారాజ్యంగా, నిర్లక్ష్యంగా రోడ్లపై వాహనాలను నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ సాధారణ ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగే విధంగా ఎవరైనా పట్టుబడితే వారిపై కేసులు నమోదు చేసి, అట్టి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుం దన్నారు. రాత్రి వేళల్లో మద్యం సేవిస్తూ తరచూ వివాదాలకు కారణమయ్యే ఆకతాయి గ్యాంగు లను గుర్తించి వారిపై కఠిన



చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని వివరించారు. ఆకతాయిల వల్ల జిల్లాల్లో ఏ ఒక్క సంఘటన జరగకుండా ముందస్తు చర్యలు చేప ట్టాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను ఘనంగా జరపాలి: కొత్వాల



పాల్వంచ టౌన్, అక్టోబర్ 28 - ప్రభాతవార్త: పేద బడుగు బలహీన వర్గాల ప్రియతమ నేత కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలను నవంబర్ 1వ తేదీన నియోజకవర్గంలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శుక్రవారం పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా గెలిచి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత వనమాకే దక్కుతుందని అన్నారు. 1వ తేదీ ఉదయం 9 గంటలకు పాత పాల్వంచలోని ఎమ్మెల్యే స్వగృహానికి వచ్చి ఆయనకు ఘనంగా అభినందనలు తెలిపి సన్మానిం చాలన్నారు. పట్టణ అధ్యక్షుడు మంత పురి రాజుగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ ఆర్కే ఆచార్యులు, మండల అధ్యక్షుడు పూసల విశ్వనాథం, శ్రీరాంమూర్తిలు పాల్గొన్నారు.

# కోర్టు హోంగార్డు మృతిపట్ల సంతాపం



కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 28 - ప్రభాతవార్త: జిల్లాకోర్టు హోంగార్డు వి.నాగిరెడ్డి మృతి పట్ల కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాదరావు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఆయన మృతిపట్ల నిబద్దతతో పనిచేసే కోర్టు హోంగార్డు వజ్రాల నాగిరెడ్డి శుక్రవారం తెల్లవారుజామున హార్ట్‌ఎటాక్‌తో మృతి చెందారు. అతని స్వస్థలం తల్లాడ మండలం పినపాక గ్రామస్తుడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో ఎండీ సాధిక్‌పాషా, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఏపూరి బాబురావు, న్యాయవాదులు నిమ్మల సోమిరెడ్డి, రావి విజయకుమార్, పి.కిషన్‌రావు, చిరంజీవి, నాగేశ్వరరావు, నాగేష్, రవి, మెండు రాజమల్లు, పీపీ పోసాని రాధాకృష్ణమూర్తి, పీవీడీ లక్ష్మీ, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## సింగరేణి ఎస్అండ్‌పీసీ ఆధ్వర్యంలో హెల్మెట్ అవగాహన ర్యాలీ

కొత్తగూడెం, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:




సింగరేణి చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ హనుమంతరావు సూచనల మేరకు సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్‌హుస్సేన్ ఆధ్వర్యంలో ఎస్అండ్‌పీసీ సెక్యూరిటీ సిబ్బంది, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది హెల్మెట్ ధారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎస్వోటు చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ వేణుమాధవ్ పాల్గొని హెల్మెట్ ఆవశ్యకతను వివరించారు. ప్రతీ ఒక్క ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, దీనివల్ల రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణనష్టం కాకుండా ఉంటామన్నారు. ఈనియర్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీరాజం, జమేదార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన పివిలియస్ వేదిక నిర్మాణాన్ని పరిశీలించిన జీఎం పర్సనల్

కొత్తగూడెం, అక్టోబర్ 28 - ప్రభాతవార్త: సింగరేణి కొత్తగూడెం కార్పోరేట్‌లోని ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో నూతనంగా నిర్మితమవుతున్న పివిలియస్ వేదిక నిర్మాణాన్ని జీఎం పర్సనల్ కే.బసవయ్య పరిశీలించారు. నూతనంగా నిర్మించే వేదికతో పాటు గ్యాలరీలు, క్రీడాకారులకు, ప్రేక్షకులకు ప్రదర్శనలు తిలకించేందుకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా నిర్మించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం సివిల్ రాజశేఖర్, డీవైఎస్ఈ సివిల్ రవికుమార్, సీనియర్ పీవో గట్టుసేత్వామి, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పాస్‌నెట్ ఉన్నారు.



# అక్షరాల ఆరొందల గొలుసు క(కో)ట్లు!

## అగ్రస్థానం మేజర్ పంచాయతీదే..

**అశ్వారావుపేట టౌన్/ రూరల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:**

కోట్ల రూపాయల ధనార్జనే ధ్యేయంగా వ్యక్తుల అవసరాలను ఆసరాగా వాడుకుంటూ అశ్వారావుపేట మండల వ్యాప్తంగా రోజు రోజుకూ పుట్టగొడుగుల్లా పెరుగుతున్న మద్యం దుకాణాల బినామీ వ్యాపారాలైన గొలుసు కొట్ల సంఖ్యను ఆశ్చర్యం వెయ్యక మానదు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో కొందరు ప్రజా ప్రతినిధులు మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న బెల్టుషాపుల వ్యవహారంపై ఎక్సైజ్ శాఖను ప్రశ్నించగా సదరు శాఖ అదికారులు చెప్పిన సమాధానం అశ్వారావుపేట ప్రజలను విస్మయా నికి గురిచేసింది. ఈ సిన్నవేశాన్ని, సంఘటనను ఎక్కడ మరిచి పోతామోనని కొందరైతే వీడియోల రూపంలో భద్రపరచుకున్నారు. స్థానికంగా ఉన్న ఎక్సైజ్ శాఖ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న బెల్టుషాపు కూడా వారికి కనపడలేదట. ఇంతటి వివాదస్పదమైన బెల్టుషాపుల నిర్వహణ వ్యవహారం తమ దృష్టికి రాలేదని వాటిపట్ల నియంత్రణ చర్యల అధికారం తమకు లేదని ఉన్నతాధికారులకు ఈ విషయం తెలియజేసి తగు చర్యలు తీసుకుంటామని సదరు శాఖ సవినయంగా సమాధానం చెప్పడం మండల వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కొన్ని రాజకీయ ఒడిదుడుకులు, కొందరు వ్యక్తుల వ్యక్తిగత వ్యవహార శైలిల నేపథ్యంలో పేటలో సిండికేట్ తతంగం కొంత కాలం జాప్యమైనప్పటికి సిండికేట్‌గా ఏర్పడిన అనతికాలంలోనే గతంలో కంటే రెండు రెట్లు ఎక్కువ బెల్టుషాపులు పెరిగాయని సదరు దుకాణ దారులే స్వయంగా వ్యక్త పరచడం గమనార్హం. ప్రధాన రహదారులకు ఇరువైపులా ఉన్న హోటళ్ళు, పాన్ షాప్‌లు, ఆఖరికి ఇస్త్రీ దుకాణాల వద్ద కూడా ఈ మద్యం ఏరులై



పారుతుందంటే ఈ వ్యవహారం ఎంత ఘనంగా కొనసాగుతుందో ఇట్టే చెప్పవచ్చు. ఇక సందులు, గొందులు విషయానికి వస్తే మేజర్ పంచాయతీగా పేరు తెచ్చుకున్న ఒక్క అశ్వారావుపేటలోనే సుమారు 100కు పైగా బెల్టుషాపులు ఉన్నాయంటే ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుందని అనడంలో ఎలాంటి సందేహం లేదు. వ్యాపారాలు చేసుకోవచ్చు కాని గుడులు, బడులు అని ఎలాంటి సందేహం, భయం లేకుండా నిర్భయంగా ఈ వ్యాపారాలను నిర్వహిస్తున్నవారిపై చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ శాఖనే ఇంత వరకూ ఈ వ్యవహారం తెలియదు అనడం వారి నిద్రావస్థకు నిదర్శనమని చెప్పవచ్చు.

### ఆదర్శ పంచాయతీల్లోనూ... శివారుల్లో వ్యాపారం:

పైన పేర్కొన్న దంతా ఓ తతంగం అయితే మండల పరిధిలోని పండువారిగూడెం, రామన్నగూడెం, దిబ్బగూడెం గ్రామాలు బెల్టుషాపులు నిర్వహించరాదని ఏకగ్రీవంగా తీర్మానించి ఆదర్శంగా నిలిచాయి. అయినప్పటికి ఈ దుకాణాలను నిర్భయంగా నిర్వహింపచేస్తున్న వ్యాపారస్థులు దళారులతో కుమ్మక్కై ఆ పంచాయతీల్లోని గ్రామ శివారు ప్రాంతంలో నిర్మానుష్య ప్రదేశంలో దుకాణాలు ఏర్పాటు చేసి విక్రయాలు చేయడం కూడా దృష్టి సారించాల్సిన అంశం. ఈ పంచాయతీల్లోని సర్పంచ్‌లు సైతం ఈ అక్రమ వ్యాపారాలపై



ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందజేస్తామని, వారు ఎలాంటి చర్యలు తీసుకోకుంటే తామే నిర్దాక్ష్యణ్యంగా అక్రమ మద్యం దుకాణాలను మూసివేయిస్తామని బహిరంగంగానే చెబుతున్నారు.

### ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం: కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కె పాషా



అశ్వారావుపేట మండల వ్యాప్తంగా విశృంఖలంగా కొన సాగుతున్న మద్యం అక్రమ వ్యాపారాలపై మరియు బెల్టుషాపుల నిర్వహణపై సర్వసభ్య సమావేశంలో స్థానిక అధికారులను ప్రశ్నించామని మండల కో ఆప్షన్ సభ్యుడు ఎస్‌కె పాషా తెలిపారు. సంబంధిత శాఖ వారు తమ ఉన్నతాధికారులకు ఈ విషయాన్ని తెలియజేసి తగు చర్యలు తీసుకుంటానని చెప్పారని కాని వారి మాటలపై తనకు నమ్మకం లేదని అన్నారు. ఇంత బహిర్గతంగా జరుగుతున్న వ్యాపారం తమ దృష్టికి రాలేదని చెప్పారంటే ఈ వ్యాపార లావాదేవీల్లో ఆ శాఖకు అందే వాటా ఎంతని ఆయన ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై స్థానిక అధికారులు సకాలంలో స్పందించకుంటే జిల్లా స్థాయి యంత్రాంగం దృష్టికి ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు.

# సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరపండి

**కొత్తగూడెం, అక్టోబర్ 28 – ప్రభాతవార్త:**



సింగరేణి సంస్థలో వెంటనే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ హైకోర్టు శుక్రవారం ఆర్డర్లు జారీ చేసిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య, అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్యలు ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థలో ఐదేళ్ల క్రితం ఎన్నికలు నిర్వహించగా రెండేళ్ల కాలపరిమితి అనంతరం తిరిగి ఎన్నికలు నిర్వహించాల్సి ఉందని అన్నారు. సింగరేణి యాజమాన్యం, అధికార పార్టీ అనుబంధం సంఘం టీబీజీకేఎస్ కుమ్మక్కై ఎన్నికలు నిర్వహించకుండా కరోనా సాకుతో, ప్రొడక్షన్ సాకుతో మూడేళ్లుగా ఎన్నికలు జరగకుండా కుట్ర చేశారని, ఎన్నికలు జరపాలని కోర్టును ఆశ్రయించేందుకు తమ ప్రతిపాదనను టీబీజీకేఎస్ యే ఇతర సంఘాలను ముందుకు రాని పరిస్థితిలో ఏఐటీయూసీ హైకోర్టులో కేసు వేశామని అన్నారు.

# అత్యవసర పరిస్థితులలో రక్తాన్ని, ప్లేట్లెట్స్ కానీ ఉచితంగా ఇవ్వాలి

### -డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన బ్లడ్ ఆర్గనైజర్లు

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

అత్యవసర సమయంలో గర్భిణీ స్త్రీలకు యాక్సిడెంట్, డెంగ్యూ బాధిత పేషెంట్లకు రక్తాన్ని ఉచితంగా ఇవ్వాలని రక్షణ సేవ ఫౌండేషన్, బ్లడ్ ఆర్గనైజర్స్ ఆధ్వర్యంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బ్లడ్ ఆర్గనైజర్స్ మాట్లాడుతూ .. నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన భద్రాచలం పట్టణంలో రోజు వారిగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స నిమిత్తం గిరిజనులు, గిరిజనేతరులు ఎంతోమంది రావడం జరుగుతుందని, ఇదే తరుణంలో అత్యవసర పరిస్థితుల్లో గర్భిణీ స్త్రీలు, యాక్సిడెంట్ మరియు డెంగ్యూ జ్వరాలతో వచ్చే పేషెంట్ల సంఖ్య ఎక్కువగా ఉంటుందని, వీరికి అత్యవసరంగా రక్తాన్ని కానీ, ప్లేట్లెట్స్ కానీ ఎక్కించాలని, వైద్యులు చెప్పడంతో వాళ్ళని వీళ్ళని సంప్రదిస్తూ ఉన్న రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకుకు, ఏరియా ఆసుపత్రి



బ్లడ్ బ్యాంకుకు వెళ్తారు .. వాళ్ళేమో రక్తానికి 1500 ప్లేట్లెట్స్‌కి 11000 డబ్బులు కడితేనే రక్తాన్ని ఇస్తాం లేకపోతే లేదు అని చెప్పడంతో పేషెంట్ల ప్రాణాలకే గ్యారెంటీ లేకుండా పోతుందని, మా స్వచ్ఛంద సంస్థల వారు ఉచితంగా రక్తాన్ని క్యాంపుల ద్వారా బ్లడ్ బ్యాంకులకు ఇస్తున్న కానీ ప్రయోజనం లేకుండా పోతుందని అన్నారు. ఉన్నత వైద్యశాఖాధికారులు స్పందించి ప్రభుత్వ, ప్రైవేటు అవసరమైన వారికి రక్తం నిల్వ ఉన్నప్పుడు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు మరియు రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకు నుండి రక్తాన్ని గాని ప్లేట్లెట్స్ కానీ ఉచితంగా అందించే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రక్షణ సేవ ఫౌండేషన్, మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్, మనం స్వచ్ఛంద సేవా సంస్థల ఫౌండర్స్ గుమ్మడి రాజు, కొప్పుల మురళి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు

**కొత్తగూడెం స్పోర్ట్స్, అక్టోబర్ 28 – ప్రభాతవార్త:**

ఉమ్మడి ఖమ్మం జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏడవ రాష్ట్రస్థాయి జూనియర్ బాలబాలికల రాష్ట్రస్థాయి పోటీలు ఘనంగా శుక్రవారం ప్రారంభమయ్యాయి. పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు సహకారంతో నిర్వహించబడుతున్న ఈ పోటీలకు తొలుత పాత డిపో నుంచి ర్యాలీ నిర్వహించి ప్రకాశం స్టేడియంకు చేరుకున్నారు. జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య పాల్గొని ఈ పోటీలను ప్రారంభించారు. తొలి రోజు ఖమ్మం – నిజామాబాద్ బాలుర జట్ల మధ్య, వరంగల్ – మెదక్ బాలికల జట్ల మధ్య పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, జీఎం పర్సనల్ ఆనందరావు, బసవయ్య, ఎండీ రజాక్, తూము చౌదరి, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత స్థాయి పదోన్నతులు మాకు ఇవ్వాలి : టిపిటిఎఫ్

**భద్రాచలం, ప్రభాతవార్త :**



ఒకే శాఖలో నియమింపబడినప్పటికి గిరిజన సంక్షేమ శాఖలో అట్టడుగు స్థాయి ఉద్యోగి దశల వారీగా పదోన్నతులు పొంది ఉపాధ్యాయులపై అజమాయిషి చేసే అధికారులుగా వస్తున్నారని, సింహభాగం క్యాడర్ స్ట్రెంత కలిగిన ఉపాధ్యాయులు కేవలం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల వరకే పదోన్నతి పొందడం జరుగుతుందని, ఉద్యోగులు ఉపాధ్యాయుల కేడర్ స్ట్రెంత్ దయాషా పద్ధతిని గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు కూడా గిరిజన సంక్షేమ ఉపసంచాలకులుగా, సహాయ గిరిజన అభివృద్ధి అధికారులుగా, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారులుగా, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరుల్లగా, ఉన్నత స్థాయి పదోన్నతులు పొందున్నట్లుగా ఏకీకృత సర్వీస్ రూల్స్ రూపొందించాలని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) జిల్లా అధ్యక్షులు బి.రాజు ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేశారు. భద్రాచలంలో గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో నిరసన కార్యక్రమంలో పాల్గొని రాజు మాట్లాడుతూ .. గిరిజన ఆశ్రమ పాఠశాలలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విధమైన పరిపాలన పర్యవేక్షణ అకాడమిక్ విధానం లేనందువలన అదనపు విధులు కేటాయించడం వలన ఉపాధ్యాయులు ఒత్తిడికి గురి అవుతూ పనిచేస్తున్నారని అన్నారు. ఆశ్రమ పాఠశాలలో ప్రత్యేక డిప్యూటీ వార్డెన్ నియమించాలని, ఏఎన్ఎంల నియమించాలని అన్నారు. ఆశ్రమ పాఠశాలలోని హస్టళ్ళకు వసతి సౌకర్యాలు చూసుకోవడానికి, పాఠశాల మానివేసిన పిల్లలను, ఇంటికి వెళ్ళిన పిల్లలను తిరిగి పాఠశాలకు రప్పించుటకు ఒక ప్రత్యేకమైన వ్యవస్థను ఏటిడివో పరిధిలో ఏర్పాటు చేయాలని కోరారు. ఐటిడిఏ కార్యాలయం ముందు జరిగే నిరసన కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ కార్యదర్శి మునిగడప రామాచారి, మండల అధ్యక్షులు బి.నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.నరసయ్య, ఉపాధ్యాయులు టి.లింగమూర్తి, సిఆర్‌టీలు పాల్గొన్నారు.

# డ్వాక్రా ఋణాలు మాఫీ చేయాలి

### -మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు అరికట్టాలి

### -ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సరియం రాజమ్మ

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



డ్వాక్రా మహిళలు తీసుకున్న ఋణాలను రాష్ట్ర ప్రభుత్వం మాఫీ చేయాలని మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సరియం రాజమ్మ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ములకపాడులో ఉన్న యలమంచి సీతారామయ్య భవన్‌లో మహిళా సమితి మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షురాలు సోయం సుశీల అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా సరియం రాజమ్మ పాల్గొని మాట్లాడుతూ .. డ్వాక్రా మహిళలు తీసుకున్న ఋణాలను మాఫీ చేయాలని, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని, రాష్ట్రంలో మహిళలపై రోజురోజుకు పెరుగుతున్న అత్యాచారాలు అరికట్టాలని ఆమె డిమాండ్ చేశారు. మహిళలపై అత్యాచారాలు చేసే దుండగులను కఠినంగా శిక్షించేలా చట్టాలు తీసుకురావాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న ప్రజలకు వైద్యసేవలు అందే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఐద్వా నాయకులు సోయం నాగమణి, పూనెం కనకదుర్గ, మిడియం జయ, రాజేశ్వరి, కొమరం రాధ, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ఓపెన్ హౌస్ ప్రారంభించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైం, అక్టోబర్ 28 ప్రభాతవార్త:**

పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో అమరులైన పోలీసులను స్మరించుకునేందుకు ప్రతియేటా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల వారోత్సవాలు నిర్వహిస్తామని అందులో భాగంగా జిల్లాలో వివిధ ప్రాంతాలలో ఓపెన్ హౌస్ ప్రదర్శనలు ఏర్పాటు చేశారని అన్నారు. పోలీసులు వినియోగించే ఆయుధాలు, వాటి పనితీరుపై అవగాహన కల్పిస్తూ నేర దర్యాప్తు విధానం తదితర దృశ్యాలను ప్రజలకు తెలియజేయడానికి విద్యార్థుల సందేహాల్ని పోలీసు అధికారులు నివృత్తి చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో సుమారు 70 పాఠశాలల నుండి 1000 మందికి పైగా విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని తిలకించారు. ఓపెన్ హైస్ కార్యక్రమంలో పోలీసులు వాడే జీఎఫ్ రైఫిల్, 380 రివాల్వర్, ఏకె 47, గ్లాస్ పిస్టలన, 303



ఎల్ఎంజి, 7.62 ఎంఎం ఎస్ఎల్ఆర్, ఫెడరల్ గ్యాస్ గన్, వియల్ పిస్టల్, 303 రాయిట్ గన్, 9 ఎంఎం కార్బన్, ఇన్‌శాస్ రైఫిల్, ఎంపి5కె గన్స్, 51ఎంఎం మోర్టార్, మల్టీషెల్ లాంచర్, 12 బోర్ పంప్ యాక్షన్ గన్, స్నిప్పర్ గన్, మెటల్ డిటెక్టర్, డ్రాగన్ లైట్, ర్యాకర్, బాంబు డిస్పోజల్ పరికరాలు, బాంబ్ బ్లాంకెట్, గ్రెనేడ్ హెచ్ఈ 36, గ్యాస్ గ్రెనేడ్, పలు పరికరాలు, వివిధ రైఫిల్స్, ఫిస్టల్, త్రోయింగ్ వెహికల్, బుల్లెట్ ప్రూఫ్ వెహికల్, కమ్యూనికేషన్ మ్యాన్ ప్యాక్ సెట్స్, బైనాక్యులర్, పోలీస్ కంట్రోల్ రూమ్‌లో ఉండే బాడివోర్న్ కెమెరా, డయల్ 100, 112 గురించి, అవి పనిచేయు విధానం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ(ఏఆర్) కుమారస్వామి, ఏసీపీ ప్రసన్నకుమార్, సిఐ సత్యనారాయణరెడ్డి, ఆర్ఐలు రవి, శ్రీనివాస్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.






## జిల్లాలో తొలిసారి డయాబెటిక్ ఫుట్ వైద్య సేవలు

**వైద్యవిభాగం ఖమ్మం, అక్టోబర్28ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లాలో తొలిసారిగా డయాబెటిక్ ఫుట్ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకు వస్తున్నామని ఆర్క సూపర్‌స్పెషాలిటీ డాక్టర్ బీసం వెంకటేశం తెలిపారు. శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఖమ్మం నగరంలో జిల్లా వాసులందరికి



అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్యాన్ని అందించటం జరుగుతుందని వివరించారు. నవంబర్ 1వ తేదీ నుంచి మధుమేహ వ్యాదిగ్రస్తుల పాదాలకు వ్యాధి నివారణ కోసం ఇలాంటి వైద్య సేవలను నిరంతరం అందిస్తామని పేర్కొన్నారు. మధుమేహం ద్వారా పాదాలకు సంబంధించిన వ్యాధి సంక్రమిస్తున్న నేపథ్యంలో ఆ వ్యాధి నిర్మూలనకు ఉమ్మడి ఖమ్మంజిల్లా ప్రజలకు శస్త్రచికిత్సలను సైతం చేయడం జరుగుతుందని అన్నారు. ఉమ్మడి జిల్లాలో లేజర్ విధానం కింద సర్జరీ విధానాన్ని తానే తొలిసారిగా తీసుకువచ్చామని, మొట్టమొదటిసారిగా క్యాన్సర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో 24 గంటలు అందుబాటులో ఉండటం జరుగుతుందన్నారు. ఇలాంటి సౌకర్యాలు, సదుపాయాలను రోగుల మీద భారం పడకుండా వారి ఆర్థిక స్థోమతను బట్టి రాయితీలు కూడా ఇవ్వటం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వైద్యులు డాక్టర్ రోజా కిరణ్, డాక్టర్ వీరపునేని ప్రదీప్‌కుమార్, డాక్టర్ కుసుమరాజు రవికుమార్, డాక్టర్ రత్నవత్ రవికుమార్, డాక్టర్ రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు వైరా లయన్స్‌క్లబ్‌కు అవార్డుల పంట

**వైరా, అక్టోబర్28, ప్రభాతవార్త:**

ఉత్తమ సేవలకు గాను వైరా లయన్స్‌క్లబ్‌కు 20 ఉత్తమ సేవా అవార్డులు వచ్చాయి. 2021-22 సంవత్సరానికి గాను 250 పైగా సేవా కార్యక్రమాలు నిర్వహించి జిల్లాలో ప్రథమస్థానంలో నిలిచింది. సంవత్సర కాలంలో 2500 కంటి ఆపరేషన్లు, నిరుపేద విద్యార్థులకు ఉన్నత చదువు కోసం రూ.3లక్షలు ఆర్థిక సాయం, 31 కుట్టుమిషన్‌లు, 4 లాబ్‌టాప్‌లు, 10 వీల్‌చైర్లు, పేదలకు నిత్యవస సరుకులు, కంటి పరీక్షల క్యాంపులు, షుగర్ టెస్లుఉ, పర్మినెంట్ ప్రాజెక్టులు తదితర అనేక కార్యక్రమాలు చేయడం ద్వారా ఈ అవార్డులు వైరా క్లబ్‌కు దక్కింది. ఖమ్మంలో జరిగిన అవార్డుల ఫంక్షన్‌లో అప్పటి మాజీ గవర్నర్ అమృతవల్లి కోటేశ్వరరావు చేతుల మీదుగా అధ్యక్షులు లగడపాటి ప్రభాకర్‌కు అందించారు. వైరా క్లబ్‌ను ఆదర్శంగా తీసుకొని మిగతా క్లబ్‌లు సేవా కార్యక్రమాలు చేపట్టాలని, గత 15 సంవత్సరాలుగా వైరా క్లబ్‌ను నెంబర్‌వన్‌గా నిలపడంలో కృషి చేసిన డాక్టర్ కాపా మురళీకృష్ణను అభినందించారు.

### ఉత్తమ ప్రెసిడెంట్‌గా లగడపాటి

ఉత్తమ లయన్స్‌క్లబ్ అధ్యక్షులుగా లగడపాటి ప్రభాకర్ అవార్డు అందుకున్నారు. 2021-22 సంవత్సరానికి 250 పైగా సేవా కార్యక్రమాలు చేసి ట్రైసైకిళ్ళు, కుట్టుమిషన్‌లు, లాబ్‌టాప్‌లు, విద్యార్థులకు సహాయం అందించినందుకు వైరా లయన్స్‌క్లబ్‌ను నెంబర్ వన్ స్థానంలో ఉంచినందుకు మాజీ గవర్నర్ అమృతవల్లి కోటేశ్వరరావు ఉత్తమ ప్రెసిడెంట్‌కు ఎంపిక చేసి అవార్డును అందించారు. ఉత్తమ ప్రెసిడెంట్ అవార్డు అందుకున్న లగడపాటి ప్రభాకర్‌ను మాజీ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరి మధు, జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత, వనమా విశ్వేశ్వరరావు, కెవి.సుబ్బారావు, నూకల ప్రసాదరావు, మిట్టపల్లి సత్యంబాబు, కొత్తా వెంకటేశ్వరరావు, చింతోజు నాగేశ్వరరావు, డాక్టర్ శ్రీధర్‌గౌడ్, తోటకూర శ్రీకాంత్, కిషన్, రాయపూడి వెంకటేష్, మిట్టపల్లి నాగేశ్వరరావు, ఏపూరి రాజారావు, మచ్చా రామారావు, సూర్యదేవర శ్రీధర్, మిట్టపల్లి నాగి, సూతకాని జైపాల్, ముళ్ళపాటి సీతారాములు తదితరులు అభినందనలు తెలియజేశారు.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయ జయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణ గావించారు.



## ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పొంగులేటి జన్మదిన వేడుకలు





**-రక్తదానం..అన్నదానం, పండ్లు, బ్రెడ్ల పంపిణీ**
**-బైక్ ర్యాలీలు, హెల్త్ క్యాంపులు, ప్రత్యేక పూజలు**

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**

ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినోత్సవాన్ని అభిమానులు శుక్రవారం పండుగలా నిర్వహించారు. పుట్టినరోజును పురస్కరించు కొని నగరంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న పొంగులేటి అభిమానులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు సైతం కేక్‌లు తీసుకొని క్యాంపు కార్యాలయానికి వచ్చారు. ప్రజానేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆయా సంఘాలు, సంస్థల బాధ్యులు కేక్ కట్ చేశారు. ముదిగొండ వల్లాపురం గ్రామానికి చెందిన రెడ్డిమళ్ల ప్రభాకర్‌రెడ్డి, నాగేంద్రమ్మ దంపతులు శీనన్న పేరుతో శీనన్న కోటి రాశారు. ఈ సందర్భంగా ఆ పుస్తకాలను ప్రదర్శించారు. ఖమ్మం నగరంలోని 27వ డివిజన్ కార్పొరేటర్ దొడ్డా నగేష్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. నగరంలోని పలు డివిజన్లలో కేక్ కటింగ్‌లతో పాటు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఖమ్మం రూరల్ మండలంలో జరిగిన శీనన్న జన్మదిన వేడుకల్లో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్యలు అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఏన్కూర్‌లోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వంద బైక్‌లతో ర్యాలీ, తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు మధిరలో భారీ కేక్ కట్ చేసి రక్తదానం, కొత్తగూడెంలో పలు సంఘాల ఆధ్వర్యంలో కేక్ కటింగ్‌లను, అన్నదాన కార్యక్రమాను జరిపారు. సత్తుపల్లి ఎంఆర్ గార్డెన్స్‌లో మట్టా దయానంద్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. హెల్త్ క్యాంపు నిర్వహించి ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. తిరుమలాయపాలెంలో చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. పాల్వంచ పెద్దమ్మతల్లి ఆలయంలో గోపాలరావు దంపతులు పొంగులేటి జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కారేపల్లి బస్టాండ్‌లో కేక్ కటింగ్ నిర్వహించి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. వీటితో పాటు ఇంకా అనేక ప్రాంతాల్లో పొంగులేటి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

### మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్‌లను కలిసిన పొంగులేటి:

టీఆర్ఎస్ రాష్ట్ర మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్‌లను ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్‌లు శీనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పూల మొక్కను అందజేశారు.






## సింగరేణి ఉద్యోగుల శ్రేయస్సే టీబీజీకేఎస్ ధ్యేయం

### -మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్28:



సింగరేణి సంస్థ ఉద్యోగుల శ్రేయస్సే టీబీజీకేఎస్ ధ్యేయమని ఆయానియన్ మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా పీకేఓసీ స్టోర్స్ నందు విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను ఏరియా అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషిచేస్తానని ఆయన తెలిపారు. ముఖ్యంగా ఏరియా స్టోర్స్ నందు విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సరిపడా పేడేలు ఇవ్వడంలేదని, ఏరియా అధికారులు సరిపడా పేడేలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా బ్రాంచి నాయకులు కోటా శ్రీనివాసరావు, గంగాధర్, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి జీఎం(ఎడ్యుకేషన్) పద్మనాభరెడ్డికి ఘనసన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్28:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయం కాన్ఫిరెన్స్‌హాలు నందు శుక్రవారం సింగరేణి జీఎం(ఎడ్యుకేషన్) కె.పద్మనాభరెడ్డిని ఏరియా అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. ఎడ్యుకేషన్ జీఎంగా పద్మనాభరెడ్డి సంస్థకు అందించిన సేవలు మరువలేనివన్నారు. ఎంతో నిబద్ధతతో వివిధ హోదాల్లో విధులు నిర్వహించి సంస్థకు తమ అమూల్యమైన సేవలు అందించారన్నారు. ఈనెల పదవీవిరమణ పొందుతున్న సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎం(ఈఅండ్ఎం) ఫిజిరాల్, మణుగూరుఓసీ పీవో శ్రీనివాసచారి, పీకేఓసీ పీవో లక్ష్మీపతిగౌడ్, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, డీజీఎం(ఈఅండ్ఎం) నాగిరెడ్డి, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో పూజాసామాగ్రి పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్28:



మణుగూరు, అశ్వాపురం మండలాల్లో దానధర్మ ట్రస్ట్ అధ్యక్షురాలు గంటా రాధ ఆధ్వర్యంలో శుక్రవారం కార్తీకమాసం నేపథ్యంలో ఆలయాలకు దూపదీప నైవేద్యం కోసం పూజాసామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కార్తీక మాసం నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న అన్ని దేవాలయాల్లో దూపదీప నైవేద్యం కోసం పూజాసామాగ్రి అందజేయనున్నట్లు తెలిపారు.

## మణుగూరులో ఘనంగా మాజీఎంపీ పొంగులేటి జన్మదిన వేడుకలు

### -మాజీ ఎమ్మెల్యే పాయం ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ, గాయత్రీదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్28:

ఖమ్మం మాజీఎంపీ, టీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మణుగూరులో శుక్రవారం ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఇంటి వద్దనుంచి



గుట్టమల్లారం గాయత్రీదేవి ఆలయం వరకు ద్విచక్రవాహనాలపై ర్యాలీగా వెళ్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి హనుమాన్ టెంపుల్, సంతోష్‌నగర్, ముత్యాలమ్మనగర్, పీవీకాలనీ, మల్లారం బాంబేకాలనీ, కూనవరం మీదుగా పాయం నివాసం వరకు ర్యాలీ నిర్వహించి కేక్ కట్‌చేసి కార్యకర్తలకు, అభిమానులకు అందజేశారు. వందపడకల ఆస్పత్రిలో బాధితులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. మణుగూరు అమ్మానాన్న వృద్ధాశ్రమాన్ని సందర్శించి వృద్ధులకు పండ్లు, బ్రెడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల వైస్‌ఎంపీపీ కరివేద వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్‌లు వీరంకి వెంకట్రావుగౌడ్, తరుణ్‌రెడ్డి, ఎస్కే.బాజీ, గోరంట్ల కనకయ్య, బర్ల శ్వేతన్, టీవీ సుబ్బారెడ్డి, నిట్టా జీవరత్నం, పల్లపు తిరుమలేష్, ఎస్వీ.రెడ్డి, మాదాటి రాజేష్, బల్లెం సురేష్, కట్కూరి శ్రీనివాసరావు, తమ్మిశెట్టి సాంబ, హరికృష్ణ, హరిశంకర్, జగన్,



రాజేంద్రప్రసాద్, శ్రీను, రాము, గోవింద శ్రీను, సతీష్, మహబూబ్‌పాషా, సుజాత, రజిత, శ్యామల, మంగమ్మ, మంగ, రవి, అశోక్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, గుండగాని నగేష్, లక్ష్మీనర్సు, పెద్దఎత్తున కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆస్పత్రిలో వర్కర్లకు వేతనాలు వెంటనే ఇవ్వాలి

### - ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్28:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఆస్పత్రిలో పనిచేస్తున్న వార్డు బోయ్‌లకు వేతనాల చెల్లింపులో జాప్యాన్ని నిరసిస్తూ శుక్రవారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఐఎఫ్‌టీయూ నాయకులు మాట్లాడుతూ.. ఏరియా సింగరేణి ఆస్పత్రిలో పనిచేసే వార్డుబోయ్‌లతో పాటు వర్కర్లకు సకాలంలో సక్రమంగా వేతనాలు




చెల్లించాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టీయూ ఏరియా అధ్యక్షులు మంగీలాల్, విద్యాసాగర్, అన్నందాసు శంకర్, రాము, వేణు, సురేందర్, మనోజ్‌కుమార్, శ్రీకాంత్, సాయికుమార్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు

పినపాక, ప్రభాతవార్త :

ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. టిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఏడూళ్ళ బయ్యారం ఎక్స్ రోడ్డు వద్ద, జానంపేట ప్రధాన కూడలిలో కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జానంపేట ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బాలింతలకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలను భవిష్యత్తులో మరెన్నో జరుపుకోవాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు పేరం వెంకటేశ్వర్లు, ఉడుముల రవీందర్‌రెడ్డి, కొమరం రాములు, పరిమి వెంకటేశ్వరరావు, గుంటుపల్లి భిక్షపతి, మధుసూదన్‌రెడ్డి, తోలెం అర్జున్, బాలకృష్ణ, నరేందర్, బుర్రా రవి, సమ్మయ్య, ఆవుల సునీల్, నరసింహారావు, అభిమానులు, టిఆర్ఎస్ కార్యకర్తలు, పాల్గొన్నారు.



## ప్రమాదాల నివారణకు తగినచర్యలు తీసుకోవాలి

### - సీపీఐ(ఎంఎల్- ప్రజాపంథా) నాయకులు ఆర్.మధుసూదన్‌రెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్28:

మణుగూరు నుంచి బీటీపీఎస్ వరకు మధ్యలో తరచూ జరుగుతున్న రోడ్డుప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులు తగినచర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎంఎల్-ప్రజాపంథా) నాయకులు ఆర్.మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు నుంచి బీటీపీఎస్ వరకు బొగ్గురవాణా చేస్తున్న టిప్పర్ల వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, దీంతో అనేకమంది మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బొగ్గుటిప్పర్ ప్రమాదంలో పినపాక మండలం వెంట్రావుపేట గ్రామానికి చెందిన దశరథం అనే వ్యక్తి మరణించడం దురదృష్ట కరమన్నారు. అతివేగంగా బొగ్గు టిప్పర్లు వెళ్లడంవలనే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. మణుగూరు నుంచి బీటీపీఎస్ వరకు ప్రయాణం చేయాలంటేనే ప్రజలు భయపడుతున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో అన్నిపార్టీలు, సంఘాలను కలుపుకొని పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. రోడ్డుప్రమాదంలో మృతిచెందిన దశరథం కుటుంబానికి తగిన న్యాయం చేయాలని ఆయన అధికారులను కోరారు.

## ఆన్‌లైన్ ఓపెన్‌హౌస్‌లో పాల్గొన్న విద్యార్థులు




చండ్రుగొండ, అక్టోబర్ 28 - ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ కార్యాలయంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన ఆన్‌లైన్ ఓపెన్‌హౌస్‌లో చండ్రుగొండ పోలీస్ స్టేషన్ నుంచి ఎస్సై విజయలక్ష్మీతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు జరిగిన ఈ ఓపెన్‌హౌస్‌లో ఆయుధాల పనితీరు, నేర దర్యాప్తు విధానం తదితర వాటిని దృశ్యాలను ప్రజలకు తెలియజేశారు. వారి సందేహాలను పోలీసులు నివృత్తి చేశారు. మెటల్ డిటెక్టర్, డ్రాగన్ లైట్, ట్రాక్టర్, బాంబ్ డిస్పోజల్ పరికరాలు, గ్రెనేడ్, గ్యాస్ గ్రెనేడ్, వల పరికరాలు, వివిధ రైఫిల్స్, కమ్యూనికేషన్ మ్యాన్ ప్యాక్స్, సెట్స్, నేర పరిశోధనలో ఉపయోగించే డాగ్ స్క్వాడ్ బృందాలు తదితర వాటిని వివరించారు.

## గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరిపై పీడీ యాక్ట్ నమోదు

భద్రాచలంక్రైం ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్ ఉత్తర్వులతో ఎస్పీ డాక్టర్ జి.వినీత్ ఐపిఎస్ ఆదేశాల మేరకు భద్రాచలం ఏఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్ సూచనలతో భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన సీలేరుకు చెందిన కోర్రాడ దారబబు(08 కేసులలో నిందితుడు), ఖమ్మంకి చెందిన ముత్తినేని కిషన్ కుమార్(04 కేసులలో నిందితుడు)లపై పీడీ యాక్ట్ నమోదు చేసి, అరెస్ట్ అనంతరం చర్లపల్లి సెంట్రల్ జైలుకు తరలించడం జరిగిందని భద్రాచలం ఇన్స్పెక్టర్ నాగరాజురెడ్డి తెలిపారు.

# విద్యార్థులకు బ్యాగులు, రాతపుస్తకాలు అందజేత

**పూర్వ ప్రధానోపాధ్యాయుని మనవరాలి ఉదారం**

ఇల్లెందు, ప్రభాతవార్త : పూర్వపు మాజీ ప్రధానోపాధ్యాయుని మనవరాలు ఉదారతతో ఆ పాఠశాలలో చదివే విద్యార్థులకు రాత పుస్తకాలు, బ్యాగులు, పెన్నులు అందించారు. టేకులపల్లి మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొప్పురాయిలో దేవవరపు సీతారామయ్య కొన్నేళ్ల క్రితం ప్రధానోపాధ్యాయునిగా పనిచేశారు. ఆయన మనవడు, మనవరాలు దేవవరపు శృతి, సిద్ధార్థలు ఆ పాఠశాలలో చదివే విద్యార్థులకు తన తాత జ్ఞాపకార్థం బ్యాగులు, రాత పుస్తకాలు, పెన్నులు శుక్రవారం జరిగి కార్యక్రమంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో రాంసింగ్‌ఠాగూర్, ఎంపీపీ భూక్య రాధలు



మట్లాడుతూ సీతారామయ్య పనిచేసిన కాలంలో పాఠశాల అభివృద్ధితో పాటు ప్రజా అవసరాలను కూడా గుర్తించి కీలక పాత్ర పోషించారని కొనియాడారు. గ్రామ యువతకు సన్మార్గంలో పెట్టడం, ప్రజలను చైతన్య పర్చడం, రోడ్డు మార్గం లేని సమయంలోనే అదే గ్రామంలో నివాసం ఉండి విద్యార్థుల భవిష్యత్తుపై ఆలోచించి మంచి బోధన చేశారని కొనియాడారు. వారి బాటలోనే ఆయన కుమారుడు దేవవరపు వెంకటేశ్వరరావు (డీవీ) సుజాత దంపతులు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం గర్వకారణ మన్నారు. ఉపాధ్యాయ సంఘ నాయకునిగా, వారి సమస్యల పరిష్కారంతో పాటు విద్యారం గంలో అభివృద్ధి లో ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. తాత, తండ్రి బాటలో శృతి, సిద్ధార్థ ముందుకెళ్లడం అభినందనీయమన్నారు. గ్రామ సర్పంచి చింత మంగమ్మ మాట్లాడుతూ హెచ్ఎం సీతారామయ్య జ్ఞాపకార్థం 1991లో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం, మరల పునఃప్రతిష్ఠ చేయడంతో ఆయన సేవల్ని నిత్యం గుర్తించే విధంగా ఉందన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు టి.రవీందర్, టేకులపల్లి మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు జి.మోతీలాల్, సర్గార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

## ఎమ్మెల్యే కూతురుకు బారసాల



ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ కూతురుకు శుక్రవారం బారసాల కార్యక్రమం నిర్వహించారు. ఉయ్యాలలో వేసి పేరుపెట్టే కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే హరిప్రియతో పాటు భర్త ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్‌లు పాల్గొని చిన్నారిని ఉయ్యాలలో పడుకోబెట్టారు. కొద్దిపాటి మంది కార్యకర్తల నడుమ నిరాడంబరంగా జరిగిన కార్యక్రమం ఇల్లెందులోని తన క్యాంపు కార్యాలయంలో జరిగింది.

# ఛలో భద్రాచలంను జయప్రదం చేయండి

ఇల్లెందు, ప్రభాతవార్త : గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడుపుతున్న పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో అలసత్వానికి కారణంగా ఈనెల 29న జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి సమ్మయ్య పిలుపునిచ్చారు. ఆయన అధ్యక్షతన ఇల్లెందు మండలంలోని రొంపేడు, చెన్నంగులగడ్డ, బొజ్జాయిగూడెం, పాత ఇల్లెందు, బాలుర ఇల్లెందు ఆశ్రమ పాఠశాలల్లో శుక్రవారం పర్యటించారు. ఉపాధ్యాయ నియామకాలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని, టీఆర్‌టీ ద్వారా ఖాళీ పోస్టులను నింపాలని, 2018 నుంచి తొలగించిన టీఆర్‌టీలను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, ఇంగ్లీష్ టీచర్లను, ఏటీడబ్ల్యూవో, డీడీ పోస్టులను పీజీ హెచ్ఎంలతో నింపాలని ఉపాధ్యాయులకు అధనపు బాధ్యల నుంచి తప్పించి జీవో నెంబర్ 317 భర్త, భార్యలను కోరుకున్న జిల్లాకు బదిలీ చేయాలని, జీపీఎస్‌లకు విద్యార్థులతో సంబంధం లేకుండా, కనీసం ఇద్దరు ఉపాధ్యాయులను లేదా సీఆర్‌టీలను నియమించాలని, గిరిజన ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ తయారీ



చేయాలని 17 సమస్యలతో భద్రాచలంలో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి.భాగ్యారావు, ప్రధాన కార్యదర్శి ఇమ్మానియేల్, ఈశ్వర్, కె.మోహన్‌బాబు, మూన, బుచ్చయ్య, చింత పుల్లయ్య, కిషన్, ఎంపీనాయక్, హరిరామ్, సుజాత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## దిగజారుడు రాజకీయాలకు కేరాఫ్ టీఆర్ఎస్

ఇల్లెందు, ప్రభాతవార్త : ఉద్యమాలను విస్మరించి ఫిరాయింపు వారితో రాష్ట్రంలో ప్రతి పక్షం లేకుండా చేసిన చరిత్ర టీఆర్ఎస్‌ది అని దొంగే దొంగ అన్న చందంగా దివాలాకోరు తనానికి నిదర్శనంగా టీఆర్ఎస్ వ్యవహరిస్తుందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గుగులోత్ రాంచందర్ నాయక్ అన్నారు. వరుసగా ఉపఎన్నికల్లో ఓడిపోతూ, మునుగోడులో కూడా ఓడి పోతున్నామన్న నిర్ధారణతో ఒక మంచి స్క్రిప్టను రచించి మునుగోడు ఓటర్లను గందరగోళంలో నెట్టి దొడ్డిదారిన గెలవడం కోసం వేసిన పథకం విఫలమైందన్నారు. ప్రజాప్రతినిధులు రాజీనామా తర్వాతనే పార్టీలో చేసుకునే పద్ధతి బీజేపీకి ఉందని, రాజీనామా చేయకుండా కొనుగోలు పద్ధతి ఒక్క టీఆర్ఎస్‌కే చెల్లుతుందని అన్నారు. ఫామ్‌హౌజ్ సినిమా సక్సెస్ కాలేదని, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఇచ్చిన సవాలను కూడా విస్మరించారన్నారు. ఎమ్మెల్యేలను మూడు రోజుల పాటు ప్రగతిభవన్‌లో ఎందు దాచి పెట్టారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి విషయాన్ని సమాజం గమనిస్తుందని, మునుగోడులో ప్రజలు టీఆర్ఎస్‌ను తిరస్కరించడం తప్పదని ఆయన అన్నారు.

## నిరుద్యోగులకు సర్టిఫికెట్స్ అందజేయాలి

కామేపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త : తహశీల్దార్ ఆఫీస్‌లో ధరకాస్తు చేసుకున్న విద్యార్థులకు, నిరుద్యోగ యువకులకు అవసరమైన అన్ని సర్టిఫికెట్స్ సకాలంలో అందజేయాలని ప్రగతిశీల యువజన సంఘం పీవైఎల్ జిల్లా ప్రధాన కారనయదర్శి ఎన్వీ రాకేష్ డిమాండ్ చేశారు. తహశీలానదర్ జి కృష్ణకు శుక్రవారం వనతి పత్రం అందజేశారు. మండలంలో అనేక మంది యువకులు సర్టిఫికెట్స్ ధరఖాస్తు చేసి సర్టిఫికెట్స్ కోసం 2,3 రోజులుగా తహశీల్దార్ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న గాని సకాలంలో సర్టిఫికెట్స్ ఇవ్వట్లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మండల రెవిన్యూ యంత్రాంగం స్పందించి దరఖాసునత చేసుకున్న విద్యార్థులు, నిరుద్యోగ యువకులకు ఏజన్సీ, నాన్ క్రిమిలేయర్, క్యాస్ట్, ఇన్‌కం సర్టిఫికెట్స్‌ను తక్షణమే అందజేయాలని డిమాండ్ చేశారు. కాగా రాకేష్ ఇచ్చిన వినతిపత్రానికి స్పందించిన తహశీల్దార్ కృష్ణ సకాలంలో సర్టిఫికెట్స్ ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, వినయ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన మాజీ ఎంపీ జన్మదిన వేడుకలు

చంద్రుగొండ, అక్టోబర్ 28 - ప్రభాతవార్త: మండలంలో పలు గ్రామాల్లో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అందులో భాగంగా బాలికుంట గ్రామంలో వడ్డెర సంఘం మండల ఉపాధ్యక్షుడు రాందాస్ ఆధ్వర్యంలోజన్మదిన వేడుకలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పిల్లలు, పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి

నర్సంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త : రాళ్ల వానలు అధిక వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోకపోవడం సిగ్గు చేటని అక్షరమే రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబ బాబురావు డిమాండ్ చేశారు. శుక్రవారం అఖిల భారత రైతు సమాఖ్య(ఏఐకేఎఫ్) డివిజన్ స్థాయి సమావేశం సుదర్శన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకవైపు ప్రభుత్వ విధానాలు మార్కెట్ దోపిడి, మరో వైపు ప్రకృతి కన్నెర్రలతో రైతాంగం జీవితాలు అతలకుతలం తెలంగాణలో మారాయని ప్రభుత్వ యంత్రాంగం కనీసం పట్టించుకునే పరిస్థితి లేదని మునుగోడు ఉప ఎన్నికల్లో ఓటర్లను ప్రభావితం చేసేందుకు కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్న పాలకవర్గాలు రైతాంగం గురించి ఆలోచించకపోవడం అన్యాయమన్నారు.

## ఉసరవెల్లి రాజకీయం సీఎం కేసీఆర్‌కే చెల్లు




నల్లబెల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త : కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన చేయమని టిఆర్ఎస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కేసిఆర్‌కు అవకాశం ఇస్తే ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులపై ఓటుకు నోటు వ్యవహారమని ఊసరవెల్లి రాజకీయం నడపడం సీఎం కేసిఆర్‌కే చెల్లుతుందని బిజెపి మండల అధ్యక్షుడు రేవూరి నర్సింహారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నర్సింహారెడ్డి మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో 84మంది ఎమ్మెల్యేలు, 16మంది మంత్రులను ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించుకుంటూ రాష్ట్ర పరిపాలనను గాలికి వదిలేసిన ముఖ్యమంత్రి కేసిఆర్ నలుగురి ఎమ్మెల్యేలతో కొత్త డ్రామకు తెర తీశాడని ఆయన ఎద్దేవా చేశారు.

ఈ డ్రామా కేసిఆర్ మరోసారి వంకర బుద్దిని బయటపడేలా చేసిందని, ఇది తెలంగాణ ప్రజలు గమనించాలని కోరారు. ముఖ్యమంత్రి కేసిఆర్‌కు దమ్ము ధైర్యం ఉంటే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సవాలును స్వీకరించి యాదాద్రి లక్ష్మినర్సింహస్వామి దేవాలయానికి రావాలని లేకుంటే తెలంగాణ ప్రజలకు క్షమాపన చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో మూడో తేదిన మునుగోడు ఎన్నికల్లో టిఆర్ఎస్ అలియాస్ బిఆర్ఎస్‌కు ప్రజలు బుద్దిచెప్పడంతో పాటు తరిమికొడుతారని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి వల్లె రమేష్, మండల ఉపాధ్యక్షులు వేముల రాజు, మామిండ్ల ఐలయ్య, యువ మోర్చ మండల అధ్యక్షుడు పరుపాటి సాయికిరణ్, పార్టీ సీనియర్ నాయకులు హామ్‌సింగ్ రాజ్‌పురోహిత్, కొయ్యడ కుమారస్వామి, బిక్షపతి, నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలి



ఇల్లెందు, ప్రభాతవార్త : ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రవి డిమాండ్ చేశారు. శుక్రవారం టేకులపల్లి మండలంలో సంఘ క్యాంపెయిన్ చేపట్టారు. ఉపాధ్యాయ సమస్యలు ప్రమోషన్‌తో కూడిన బదిలీలు చేపట్టాలని, కేజీబీవీ పాఠశాలలో బియ్యం సరఫరా పాఠశాలకు పంపే విధంగా ఉండాలని, గిరిజన సంక్షేమ శాఖలో పనిచేసే కొన్ని అడ్డంకుల వల్ల ఆపిన మిగిలిన సీఆర్‌టీలకు విధుల్లో తీసుకోవాలని, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలో 56 జీవో ఇంప్లిమెంట్ చేస్తూ నాలుగు ఎస్‌జీటీ పోస్టులు ఇవ్వాలని, తెలంగాణలో ఏకైక గిరిజన టీటీసీ కాలేజి భద్రాచలంనకు 55 జీవోను అమలు చేసి అధ్యాపకులు, సహాధ్యాపకుల పోస్టులు మంజూరీ చేయాలని, గిరిజన విద్య బలోపేతానికి విద్యా విభాగంలో స్కూల్ అసిస్టెంట్లను ఏటీడీఓగా ప్యానల్ గ్రేడ్ హెడ్మాస్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక, ఉన్నత విద్యను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక ఉపాధ్యాయునిపై ఉందని, ఉపాధ్యాయులు అందరూ ప్రభుత్వ పాఠశాలను పరిరక్షిం చుకోవాలన్నారు. కార్యక్రమంలో టి.రవీందర్, జి.మోతీలాల్, సర్గార్, ఎం.విజయనిర్మల, ప్రసాద్, బి.బాలు, పి.సమ్మయ్య, రాజేష్‌ఖన్నా, బాలాజి, రమేష్‌బాబులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఆశ్రమ దినసరి వర్కర్ల సమ్మె

## ఆశ్రమ పాఠశాలల్లో, హాస్టళ్ళలో వంట నిరాకరణ

*దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :*

తమ న్యాయమైన డిమాండ్లను తీర్చాలంటూ నేటినుండి గిరిజన ఆశ్రమ దినసరి వర్కర్లు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న సమ్మెకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజధానిలో ఇందిరాపార్క్ వద్ద రాష్ట్ర నాయకులు ఆధ్వర్యంలో సమ్మెకు శ్రీకారం చేపడుతున్నట్లు స్థానిక మండల అధ్యక్షులు బి.వెంకన్న శుక్రవారం తెలిపారు. స్థానికంగా ఉన్న ఆశ్రమ పాఠశాల్లో, హాస్టళ్ళలో విద్యార్ధులకు వంటలు చేయకుండా నిరసన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 33 జిల్లాల్లో గిరిజన సంక్షేమ హాస్టల్స్ మరియు ఆశ్రమ పాఠశాలల్లో 2773 మంది దినసరి వర్కర్లు పని చేస్తున్నామన్నారు. వీరికి సరైన శ్రమకు తగిన ప్రతిఫలం లేక ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆవేధన చెందారు. అందుకే నేటి నుండి మేము చేస్తున్న విధులకు హాజరుకాకుండా, హాస్టళ్ళలో, ఆశ్రమ పాఠశాలల్లో ఎటువంటి వంటలు చేయకుండా తమ నిరసనను తెలియజేయడానికి పూనుకున్నామన్నారు. మా సమస్యలు పరిష్కారం కాకుండా ఇతరత్రా ఎవరైనా తాత్కాలిక పనివార్లను తీసుకోకుండా గట్టిగా చర్యలు తీసుకుంటున్నామని, తమ ఆకలి కేకలు ప్రభుత్వాధికారులకు నేరుగా తెలియజేయాలని ఈ సమ్మె తలపెట్టినట్లు తెలిపారు. న్యాయమైన తమ జీతభత్యాల సమస్యల పరిష్కారం కోసం కలవని యంయల్ఏ, యంపి, జిల్లా కలక్టర్లు, ఐటిడిఏ పివో లు లేరని , అనేక మార్లు అధికారులకు తమగోడు వెలిబుచ్చినా ఎవరూ స్పందించడం లేదన్నారు. జీతాలు సక్రమంగా ప్రతి నెలా ఇవ్వకపోయినా మనవతాదృక్పదంతో కరోనా మంటి భయంకరమైన రోజుల్లో కూడా తమవంతు సేవలు అందించామన్నారు. అట్టి సమయంలో మా తోటి వర్కర్లు కూడా ప్రాణాలు కోల్పోయారని ఆవేధన చెందారు. ఐనప్పటికీ కరోనా సమయంలో ఇస్తానని ప్రకటించిన జీతాలు కూడా ఇవ్వలేదని ,దాదాపుగా 8 నెలల జీతాలు రావాల్సి ఉందని అన్నారు. నెలలు. సంవత్సరాల తరబడి అధికారుల చుట్టూ తిరిగి వేసారి చివరకు చేసేదిలేకనే సమ్మెకు పిలుపునిచ్చామన్నారు.

ఆగష్టు 11 వ తేదీ మరియు, 23 వతేదీ ఈ విషయమై వినతి పత్రాలు అందించామని, అధికారులనుండి ఎటువంటి జవాబు రానందునే సమ్మెకు శ్రీకారం చుట్టామన్నారు. మా యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్నామన్నారు.

1. రాష్ట్రంలో ఉన్న అర్హులైన దినసరి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా రెగ్యులరైజ్ చేయాలి. ప్రభుత్వ ఉద్యోగులుగా సరైన గుర్తింపు ఇవ్వాలి.

2. ప్రతి నెలా సక్రమంగా వేతనాలు చెల్లించాలి. టైమింగ్ స్కేల్ అమలు చేస్తూ 30శాతం పిఆర్‌సి ప్రకటించాలి.

3. సంవత్సరం పొడవున (12 నెలల కాలం) జీతాలు అందేలా చూడాలి. ఆరోగ్యశ్రీ కార్డు, ఆరోగ్య భీమా వంటి సౌకర్యాలను కల్పించాలి.

4. విధిలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఒక్కో కుటుంబానికి ఉద్యోగం కల్పించాలి. వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలి.

న్యాయమైన తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేంతవరకు సమ్మె విరమించేది లేదన్నారు. రాజధానిలో రాష్ట్ర నాయకులు చేపడుతున్న సమ్మెకు మద్దతుగా స్థానిక ఆశ్రమ పాఠశాలలు. హాస్టళ్ళ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి సమ్మె చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మంగీలాల్, భద్రయ్య, దాసు,నాగేశ్వరరావు, నరసింహారావు, శ్రీనివాస్, సుబ్బారావు,సెవియా, లక్ష్మీ,రామకళ, సమ్మక్క,పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ రైతుల సమస్యలపై కేంద్ర మంత్రులకు వినతి

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

పామాయిల్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, రాయతీలు ఇవ్వాలని కోరుతూ అశ్వారావుపేట పామాయిల్ గ్రోవర్స్ సొసైటీ నాయకులు కేంద్రమంత్రులకు వినతిపత్రాలు అందజేశారు. శుక్రవారం ఎపిలోని కాకినాడ పర్యటనలో ఉన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, కేంద్ర జోళి వాణిజ్య శాఖల మంత్రి పియూష్ గోయల్‌లను కలిసిన రైతులు సమస్యలు వివరించారు. ఏన్నో ఏళ్ళుగా పామాయిల్ సాగుచేస్తూ విదేశీ మారక ద్రవ్యాన్ని పొదుపు చేస్తున్న పామాయిల్ రైతులకు ఎగుమతి ఆధారతి యూనిట్‌లకు ఇస్తున్న రాయతీలు వర్తింప చేయాలని కోరారు. పామాయిల్ సాగుకు అనుబంధ పరికరాలన్నింటిపై పన్ను రాయితీ ఇవ్వాలని, పామాయిల్ గెలలకు కనీస మద్దతు ధర నిర్ణయించాలని, కర్మాగారంలో పామాయిల్ వ్యర్థాలను రైతులకు ఇవ్వాలని, కర్మాగారాల్లో రిఫైనరీ ఏర్పాటు చేయించాలని కోరారు. ప్రధానమంత్రి కిసాన్ యంత్ర యోజన పథకంలో తెలంగాణ రాష్ట్రాన్ని భాగస్వామిగా చేసి యంత్రాలపై రాయతీలు ఇవ్వాలని కోరారు.



ఈకార్యక్రమంలో గ్రోవర్స్ సొసైటీ కార్యదర్శి తుంబూరి ఉమామహేశ్వరెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్య, కొడవాటి వాసు, చవ్వా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మసేవాసదనంలో పొంగులేటి జన్మదిన వేడుక



*అశ్వారావుపేట అర్బన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:*

అశ్వారావుపేటలో గల అమ్మసేవా సదనం అనాధాశ్రమంలో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. పిఎస్ఆర్ ట్రస్ట్ నిర్వాహకుడు, పొంగులేటి అభిమాని జక్కుల రాంబాబు ఆధ్వర్యంలో శుక్రవారం వృద్ధుల మధ్య కేక్ కట్‌చేసి వారికి మిఠాయిలు తినిపించారు. అనంతరం వారికి భోజనాలను ఏర్పాటు చేశారు.

## పేట విద్యార్థినికి జాతీయ స్థాయి ర్యాంకు

*అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:*



పట్టణంలోని ముస్లిం మైనార్టీ కళాశాలకు చెందిన ద్వితియ సంవత్సర విద్యార్థిని జాతీయ స్థాయి ర్యాంకు దక్కించుకుంది. ఇంటర్ మీడియట్ ద్వితియ సంవత్సరం బైసిసి గ్రూపుకు చెందిన షేక్ నసీమా బైజ్యూస్ సంస్థ వారి జాతీయ స్థాయి ప్రతిభ పరీక్షల నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చి 42వ ర్యాంకును దక్కించుకుంది. దీంతో పాటు బైజ్యూస్ సంస్థ ద్వారా ప్రతీనెల రూ.10వేల స్టైఫండ్‌తో పాటు ఉన్నత చదువులను ఉచితంగా అందిస్తారనఇ ప్రిన్సిపాల్ కె లిల్లీ సుజన్ శారా తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినిని అధ్యాపకులు, తోటి విద్యార్థినిలు అభినందించారు.

## జనహృదయ నేత పొంగులేటి

*కామేపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో మాజీ ఎంపీ, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా భారీ కేక్ కట్ చేసి అభినందనలు తెలిపారు. అనంతరం మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ.... ప్రతి పేదోడి కష్టంలో అండగా నిలుస్తూ, మంచి మనస్సుతో వారి కష్టాలను తీరుస్తూ, నిజమైన ప్రజా నాయకుడిగా, ప్రజల మనసును గెలిచిన



జనహృదయనేతగా, ప్రజల గుండెల్లో నిలిచిపోయిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు కీసర విష్ణువర్దన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ధరావత్ లాలు, వార్డు మెంబర్ లక్ష్మ, మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు మేకల మల్లిఖార్జునరావు, ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, పీఎస్ఆర్ యువత నాయకులు మేకల లక్ష్మీనారాయణ, బండి ఉపేందర్, నాగరాజు, అరి పిన్ని, అశోక్, డేరంగుల తిరుపయ్య, చింతల వెంకటేశ్వర్లు, గుగులోత్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.




## వాసవి దేవాలయానికి వెండి పువ్వుల దండలు వితరణ





*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయానికి వెండి పువ్వల దండ వితరణగా అందజేయడం జరిగింది. పట్టణానికి చెందిన యశోద వెంకట్రావు-కుమారి దంపతులు వారి కుమారులు, కోడళ్ళు సుమారు కేజీ వెండితో వెండి పువ్వుల దండలను తయారు చేయించారు. వీటిని వాసవి అమ్మవారికి మరియు సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వారికి ధరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ముత్తా సుమాకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాజాత



*అశ్వారావుపేట అర్బన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని అచ్యుతాపురం, మద్దికొండ గ్రామాల్లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల శాఖ అధికారి శీలం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, తెలంగాణ సాంస్కృతిక సారధి పర్యవేక్షణలో శుక్రవారం ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పరిసరాల పరిశుభ్రతపై కళాజాత కార్యక్రమం నిర్వహించారు. కళాబృంద టీం లీడర్ నకిరికంటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడకం, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, టైఫాయిడ్, బోదకాలు వంటి విషజ్వరాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు రైతుబంధు, రైతుభీమా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, కెసిఆర్ కిట్, హరితహారం వంటి వాటిపై ఆటపాటలతో కళా ప్రదర్శనలు చేసి వివరించారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం సర్పంచ్ నాగలక్ష్మి, కళాబృంద సభ్యులు కాల్వకట్ట జాన్, పరకాల అజయ్, బొమ్మెర ముత్యం, గంధం సత్యవాణి, షేక్ కౌసర్ బాను, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తొలిమెట్టుపై మండల స్థాయి సమీక్ష





*దమ్మపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త:*

దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమంపై మండల స్థాయి సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఇఓ లక్ష్మి మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ ముందుగా ప్రిపేర్ అయి పాఠశాలకు వచ్చి బోధించాలని, బోధనా అభ్యసన సామగ్రిని వినియోగించాలని, పాఠ్యపుస్తకాలపై ఉపాధ్యాయులకు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సింగిల్ టీచర్ కూడా అన్ని సబ్జెక్టులు బోధించాలని, ఒక తరగతిలో అన్ని సబ్జెక్టులు ఒకే ఉపాధ్యాయుడు బోధించవద్దని, తరగతి గదిలో స్పోకెన్ ఇంగ్లీష్ ఉపయోగించాలని, నోట్‌బుక్ కరక్షన్ రోజూ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు, సిఆర్‌పిలు, రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు





*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 28*

ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం తెరాస నేత ఇమ్మడి తిరుపతిరావు ఆధ్వర్యంలో స్తానిక బస్టాండ్ సెంటర్ వద్ద ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి స్వీట్లను పంచిపెట్టారు. తెరాస నేతలు ఇమ్మడి తిరుపతిరావు, మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్, సంత చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, అడ్డగోడ అయిలయ్య,సాపావట్ నాగులు, మండల తెరాస ఉపాద్యక్షురాలు పప్పుల నిర్మలలు మాట్లాడుతూ ప్రజాసేవే పరమావదిగా ప్రజల మన్ననలు చూరగొన్న మాజీ ఎంపి పొంగులేటి శ్రీనన్న మరిన్ని జన్మ దిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజా హృదయాల్లో చిరస్తాయిగా నిలుస్తూ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజాభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న మాజీ ఎంపికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు సింగరేణి సర్పంచ్ ఆదెర్ల స్రవంతి, చినమడెంపల్లి సర్పంచ్ మొగిలి ఆదినారాయణ,ఎండి హనీఫ్, సైదులు, జామ్లానాయక్, జర్పల శాంతి అచ్చు, మజ్జు, పాషా,రావోజి తండా సర్పంచ్ పద్మామోహన్, జగ్గయ్య పాల్గొన్నారు.

**పిఎస్ఆర్ యూత్ బైక్ ర్యాలీ**

సింగరేణి మండలం అప్పాయిగూడెం పంచాయతీ బీక్యాతండా, తులస్యా తండా పిఎస్ఆర్ యూత్ నాయకులు సపావట్ నాగులు నాయక్ ఆధ్వర్యంలో మాజీ ఎంపి పొంగులేటి జన్మదిన వేడుకల సందర్భంగా కారేపల్లిలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పొంగులేటి సేవా కార్యక్రమాలతో పాటు జన్మదిన శుబాకాంక్షలు తెలుపుతూ నినాదాలు చేసారు. ఈ కార్యక్ర మంలో జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, పలువురు సర్పంచ్‌లు పాల్గొన్నారు.




## 1 నుంచి 9వరకు అమరవీరుల సంస్మరణ సభలు



*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 28*

మండల ఎన్‌డి కమిటి ఆద్వర్యంలో నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల సంస్మరణ సబలను గ్రామ గ్రామాన జరపాలని నిర్ణయించినట్లు ఎన్ డి మండల కార్యదర్శి వై ప్రకాష్ అన్నారు. మాదారంలో శుక్రవారం సభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. నవంబర్ 8న మాదారలో అమరవీరుల సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు సంస్మరణ సభకు ఆవునూరి మధు, ముఖ్యనాయకులు హాజరవుతా రన్నారు. ఈ కార్యక్రమంలో కోయిల శ్రీనివాసరావు, కుర్రా శ్రీనివాస్, పోలబోయిన నరసింహారావు, పూనెం ఎర్రయ్య, తిరుమలగిరి నరేష్, గడ్డం వెంకటేశ్వర్లు, నున్నా నాగయ్య, కావేటి నాగయ్య, వీరు, సతీష్, గోవిందు, రావుర్యా, శివయ్య పాల్గొన్నారు.

# పంచాయతీలోరూ. 20 లక్షలతో రహదారులు పూర్తి

## -సర్పంచ్ బన్సీలాల్



*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 28*

గ్రామపంచాయతీ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నానని ఉసిరికాయలపల్లి సర్పంచ్ బానోతు బన్సీ లాల తెలిపారు. మండలపరిధిలోని ఉసిరికాయలపల్లి పంచాయతీలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల రూ. 20లక్షల వ్యయంతో పంచాయతీలో సిసి రహదారి పనులు పూర్తిచేసినట్లు చెప్పారు. ఉసిరికాయలపల్లి పంచాయతీలో రూ. 5లక్షలు ఎంఎల్‌ఏ అభివృద్ధి నిధులు, మరో రూ. 5లక్షలు పంచాయతీ నిదులు ప్రధానమంత్రి ఆదర్శ యోజన నిదులు రూ. 10లక్షలతో ఆరు రోజుల్లో సిసి నిర్మాణ పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. కోటమైసమ్మ ఆలయం నుండి సీతారాంపురం వరకు రూ. 5కోట్ల 90లక్షల వ్యయంతో మంజూరైన రోడ్డు పనులు త్వరలో ప్రారంభిస్తారన్నారు. అదేవిధంగా సింగరేణి కాలరీస్ నిధుల ద్వారా సుమారు రూ. 72 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులు పూర్తిచేసినట్లు చెప్పారు. జిల్లాలోనే ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దే క్రమంలో తాను చేస్తున్న కృషికి అధికారులు అందిస్తున్న సహకారం పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉసిరికాయలపల్లి గ్రామంలో పూర్తిస్తాయిలో డ్రైనేజీల ఏర్పాటుతోపాటు ఇతర సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానన్నారు.

## సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 28*

సింగరేణి మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం మండల వ్యవసాయాధికారి ఉమామహేశ్వరరెడ్డి పరిశీలించి రైతులకు సస్యరక్షణ పద్దతులను వివరించారు. ప్రధానంగా మిర్చి సాగుచేసిన తోటలకు ఆకుమచ్చ తెగులు నివారణకు మాంకోజీప్ లేదా కార బ్ండైజమ్ ఎకరాకు 200 లీ, నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు అదేవిధంగా మిర్చితోటలకు ఇటీవల తామర పురుగు నివారణకు మొక్కలు నాటిన 45వ రోజు టి టోనిల్ గుళికలు ఎకరానికి 8 కిలోలు భూమిలో తేమ ఉన్నప్పుడు చల్లుకోవాలన్నారు. అదేవిధంగా ప్రిఫోనిల్ 400 మి.లీ స్పైనోసాడ్ 75 మీ.లీ ఎకరానికి పిచికారి చేయాలన్నారు. వరిపంటలో మానిపండు తెగులు ఆశించటం జరిగిందన్నారు. దీని నివారణకు ట్రొపిపోనెజల్ పిచికారి చేయాలన్నారు. ప్రస్తుత చల్లని వాతావరణంలో అగ్గితెగులు సోకే ప్రమాదం ఉన్నందున ట్రైసైక్లోజోన్ మాంకోజిబ్ మందును స్ప్రే చేయాలని సూచించారు.

## భవన నిర్మాణాలను పరిశీలించిన ఇంచార్జి కమీషనర్



*వైరా,అక్టోబర్28,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీలో నిర్మాణంలో ఉన్న వివిధ భవన నిర్మాణాల అనుమతులను కమీషనర్ అనిత వార్డులో తిరిగి పరిశీలించారు. అనంతరం వార్డు వైజ్ అధికారులతో సమావేశం ఏరానపటు చేసి తమకు కేటాయించిన వార్డుల్లో ప్రత్యక్షంగా తిరిగి భవన నిర్మాణాల అనుమతులు పరిశీలించి 15 రోజులకు ఒకసారి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. నిర్మాణ అనుమతులు తీసుకోని వారు పనులను ఆపి వారు అనుమతి ఆన్‌లైన్‌లో టిఎస్‌బిపాస్‌లో తీసుకునే విధంగా వారిని ఎడ్యుకేట్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి ఇటికల భాస్కర్, వార్డు వైజ్ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



*వైరా,అక్టోబర్28,ప్రభాతవార్త:*

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం వైరాలోని కామిశెట్టి కళ్యాణ మండపం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్‌లు కేక్ కట్ చేశారు. అనంతరం వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వేల్పుల పావని, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, కౌన్సిలర్లు ఏదునూరి పద్మజ, ఫణితి ఉష, కన్నెగంటి సునీత, డాక్టర్ కోటయ్య, లక్ష్మీబాయి, రైతు సమన్వయ మండల కోఆర్డినేటర్ మిట్టపల్లి నాగి, మత్స్యశాఖ అధ్యక్షులు షేక్ రహీం, ఫణితి సైదులు, మద్దెల రవి, లగడపాటి ప్రభాకర్, డాక్టర్ కాపా మురళీకృష్ణ, జవ్వాజి నాగరాజు, తాజు, పోలా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి



*కామేపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త :*

గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ టీపీటీఎఫ్ శుక్రవారం కామేపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో నిరసన తెలిపారు. సంఘం జిల్లా కార్యదర్శి వి శ్యాంసుందర్ మాట్లాడు తూ గిరిజన సంక్షేమ పాఠశాలకు సర్వీస్ రూల్స్ రూపొందించాలని, వెంటనే బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని, 317 జీవోలోని పరిష్కృత సమస్యలు పరిష్కరించాలని, కన్వర్టెడ్ పాఠశాలలకు పూర్తి స్థాయి పోస్టులకు అదనపు తరగతి గదులను మౌలిక వసతులు రక్షించాలని కోరారు. ఆశ్రమ పాఠశాలల్లోని సీఆర్టీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, జీతాలు సక్రమంగా వచ్చేలా చూడాలని, సీఆర్టీ మహిళా ఉపాధ్యాయులకు ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, పాఠశాలలోని ఇతర సిబ్బందికి జీతాలు సకాలంలో చెల్లించాలని ( డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వి విద్యాసాగర్, ి మున్వర్, ఉమాశంకర్, సీతారామరెడ్డి, కృష్ణారావు, పార్వతి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య పరీక్షలు చేయించుకోవాలి

*కామేపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త :*



ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ద వహించి వైద్య పరీక్ష లను చేయించు కోవాలని మాజీ జడ్పీటీసీ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కోరారు. గుంటుపల్లి కార్తీక్ జ్ఞాపకార్థం శుక్రవారం పండితాపురం లో హైదరాబాద్ యశోద హాస్పిటల్ వారి చేత ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందులు పంపినీ చేశారు. పాతకాలంలో 70ఏళ్ళు వచ్చేదాకా ఏలాంటి జబ్బులు లేకుండా ఆరోగ్యంగా ఉండేవాళ్ళని, కానీ ఈ రోజుల్లో చిన్న వయస్సులోనే జబ్బులు రావడం దురదృష్టకరమని, వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ సిబ్బంది, సర్పంచ్ మూడు దుర్గా జ్యోతి, టీఆర్ఎస్ నాయకులు గుంటుపల్లి వెంకట్రావు, ఎల్ హెచ్‌పిఎస్ మండల అద్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, మత్స్య సొసైటీ అధ్యక్షులు మేకల మల్లిఖార్జునరావు, లక్ష్మానాయక్ పాల్గొన్నారు.

## అనతికాలంలోనే ప్రజల మన్ననలు చూరగొన్న ఎస్ఐ

### -ఖమ్మం సిసిఎస్‌కు బదిలీ



*కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 28*

అనతికాలంలోనే విది నిర్వహణలో ప్రజల మన్ననలు చూరగొన్న కారేపల్లి ఎస్ఐ పోలోజు కుశకుమార్‌ను ఖమ్మం సిసిఎస్‌కు బదిలీ చేస్తూ పోలీసు కమీషనర్ విష్ణు ఎస్ వారియర్ నుండి ఆదేశాలు జారీ అయ్యాయి. విధులు నిర్వర్తించిన కొంత సమయం అయినప్పటికీ తనదైన శైలిలో కేసులను పరిష్కరిస్తూ ప్రజాబిమానాన్ని చూరగొన్నారు. విధులు నిర్వహిస్తూనే సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ మండల వ్యాప్తంగా యువకుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు కృషి చేసారు. విధి నిర్వహణలో రాజకీయ నాయకులు ప్రమేయం,రాజకీయ వత్తిడి అధికంగా ఉన్నా నిష్పక్షిపాతంగా విధులు నిర్వహించి ఉన్నతాదికారులు ప్రశంసలు పొందారు. అదేవిధంగా ఖమ్మం వి ఆర్‌లో విధులు నిర్వహిస్తున్న పి రామారావును కారేపల్లి ఎస్ఐగా నియమిస్తూ సిపి ఉత్తర్వులు జారీచేసారు. శుక్రవారం ఆయన విదుల్లో చేరారు.

# ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు







*తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 28*

మండల కేంద్రమైన తల్లాడలో మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్తానిక వాలీబాల్ క్రీడామైదానంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముందుగా బాణాసంచా కాల్చి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా గోపిశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెరాస జిల్లా నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్, యరమల వెంకటేశ్వరరెడ్డి, మువ్వా విజయ్‌బాబు, తుమ్మలపల్లి రమేష్, బి శేషభూషణం, దారా శ్రీనివాసరావు, ఎర్రి నరసింహారావు, ప్రముఖ వ్యాపారి జవ్వాజి సుబ్బారావు, సర్పంచ్ పొట్టేటి సంద్యారాణి, మాజీ ఎంపిపి సరికొండ లక్ష్మీపద్మావతి,వేమిశెట్టి నాగన్న, గొడుగునూరి లక్ష్మారెడ్డి, పొట్టెటి బ్రహ్మారెడ్డి, గణేశుల రవి, షేక్ యాకూబ్‌పాషా మాట్లాడుతూ పొంగులేటి చేస్తున్న కార్యక్రమాలపై ఎంత మాటా ్లడినా తక్కువేనని ఆయన ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు అనంతరం కేక్ కట్ చేసి అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## నారాయణపురంలో పొంగులేటి జన్మదిన వేడుకలు

*కల్లూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త*

జన హృదయనేత, ప్రియతమ నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి (శీనన్న) జన్మదిన వేడుకలను స్వగ్రామమైన మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాతృమూర్తి స్వరాజ్యలక్ష్మి సమక్షంలో మండల నాయకులు, పొంగులేటి అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కటింగ్ చేయించి, బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంపిణి చేశారు. పొంగులేటి శీనన్న ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ, జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపిటిసి అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, యాసా వెంకటేశ్వరరావు, షేక్ మైబు, ఏనుగు సత్యంబాబు, లక్కిరెడ్డి యేసురెడ్డి, కర్నాటి రామకృష్ణారెడ్డి, బత్తుల రాము, తూము నరసింహారావు, పోలోజు గోపాచారి, కుక్క రానా, హనుమతండా సర్పంచ్ దారావత్ మోహన్ నాయక్, ఏనుముల రాము, ఆళ్ళకుంట నరసింహారావు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ వర్క్‌షాప్‌ను ప్రారంభించిన ముట్టా, మువ్వా



*కల్లూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త*

కల్లూరు మెయిన్‌రోడ్ సెంటర్‌లో, పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఏర్పాటు చేసిన ఏ టూ జెడ్ ఎలక్ట్రానిక్ వర్క్‌షాప్‌ను ఖమ్మం జిల్లా తెరాస నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయబాబులు శుక్రవారం ప్రారంభించారు. వ్యాపారం సజావుగా సాగాలని నిర్వాహకులు ఇలియాజ్‌ను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఇలియాజ్ మట్టా, మువ్వాలను శాలువాలతో సత్కరించారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



*అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 28, ప్రభాతవార్త*

మాజీ పార్లమెంటు సభ్యులు, తెరాస నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలనుమండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రధాన సెంటర్లో పొంగులేటి అభిమాని పర్సా వెంకటేశ్వం రావు ఆధ్వర్యంలో యం.పి.పి సున్నం లలిత, సర్పంచ్ బోడా పద్మలు కేక్ కట్ చేసి మిఠాయిలుపంపిణీ చేశారు. పొంగులేటి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలనుకొనియాడుతూ మండల అభివృద్ధిలో పొంగులేటి పాత్ర మరువలేనిదని, ప్రజల గుండెల్లో రారాజుగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో తొట్టిపంపు సర్పంచ్ చిరంజీవి, అభిమానులు వెంకటేశ్వర్లు,లక్ష్మారెడ్డి, వెంకట్రావు, నాగేశ్వరరావు, రామారావు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

*ఖానాపురం, అక్టోబర్ 28, ప్రభాతవార్త*

ఈ సీజనల్ వ్యాధులకు కారణమైన దోమలు, క్రిములు కకీటకాలు వృద్ధి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కీటక జనిత వ్యాదుల నియంత్రణ అధికారి డా.సిహెచ్ మధుసూధన్ అన్నారు. శుక్రవారం గుడితండాను సందర్శించి ఇటీవల అనారోగ్యంతో మరణించిన గుగులోతు బాలు కుటుంబాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు.

## ఉపాధ్యాయులు బోధనా సామర్థ్యం పెంచుకోవాలి



*అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 28, ప్రభాతవార్త*

ఉపాధ్యాయులు భోదనా సామర్థ్యం పెంచుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ కోరారు.శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన విద్యార్థులప్రతిభా పాఠవాలు, ఉపాధ్యాయుల భోదనా సామర్థ్యాన్ని పరిశీలించారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగాఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. పాఠ్యపుస్తకాలపై ఉపాద్యాయులు అవగాహన కలిగి ఉండాలని, తరగతి గదిలో ఆంగ్లం మాట్లాడాలని, నోట్‌బుక్ కరెక్షన్ ప్రతిరోజూ చేయాలని, అన్ని సబ్జెక్టులు ఒకే ఉపాద్యాయుడు భోదించవద్దని సూచించారు. అనంతరం మన ఊరు, మన బడి కార్యక్రమంలో అన్నదైవం పాఠశాలలో చేపట్టిన పనులను పరిశీలించారు. డి.ఇ.ఓ వెంట జిల్లా అకడమిక్ అధికారి నాగరాజశేఖర్, మోనిటరింగ్ అధికారి మోహనరావు, మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణ ఉన్నారు.

## విద్యార్థులకు సోలార్ దీపాల పంపిణి



*నెక్కొండ, అక్టోబర్ 28, ప్రభాతవార్త*

విద్యార్థుల చదువుకు ఎటువంటి ఆటంకం కలగకుండా కరంటు పోయినా కూడా సోలార్తో వెలిగే లైట్లను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సూరిపల్లి జడ్పిహెచ్ఎస్ విద్యార్థులకు కానుకగా 172 సోలార్ లైట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట, నెక్కొండ మండలాల నోడల్ ఆఫీసర్లు జడ్పిహెచ్ఎస్ స్కూల్ హెచ్ఎం యూ.సృజన్‌తేజా, ఎస్ఎంసి చైర్మన్ పరకాల వెంకటమల్లుల ఆధ్వర్యంలో పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సూరిపల్లి గ్రామ సరనంపచ్ సింగారపు గీత భాస్కర్, ఎంపిటిసి మాదాటి శారథ, శ్రీను, పిఎసిఎస్ చైర్మన్ దామోదర్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## జోలిపట్టి విరాళాలు సేకరించిన సిఐటియూ నాయకులు



*పెనుబల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త*

నవంబర్ 4, 5 తేదీలలో హైద్రాబాద్‌లో జరగనున్న సిఐటియూ అనుబంధ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల ఫెడరేషన్ అఖిల భారత మహాసభల జయప్రదం కోరుతూ నిర్వహణ కోసం శుక్రవారం పెనుబల్లిలో సిఐటియూ రాష్ట్ర కార్యదర్శి ఎస్.వి. రమ ఎర్రజెండాతో జోలిపట్టి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న చిన్నారులకు మంచి పౌష్టికాహారం వండి పెడుతున్న మిడ్ డే మీల్స్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని, పింఛన్ సౌకర్యం కల్పించాలని, పనిచేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేయాలని, రాజకీయ నాయకుల జోష్యం లేకుండా చూడాలని, విద్యార్థులకు ఇస్తున్న మెనూ ధర జైల్లో ఉన్న ఖైదీలకు ఇచ్చే తక్కువగా ఉందని, నేటి బాలలే రేపటి పౌరులు అనే విషయాన్ని పాలకులు మరిచారని, ప్రతి విద్యార్థికి మెనూ ధర రూ. 50/-లుగా నిర్ణయించాలని కోరుతూ మహాసభలలో తీర్మానం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియూ జిల్లా నేతలు కళ్యాణం వెంకటేశ్వరరావు, తుమ్మా విష్ణువర్ధన్, పి. రమ్య, చలమాల విఠల్‌రావు, మల్లూరు చంద్రశేఖర్, కొలికపోగు సర్వేశ్వరరావు, ఆరెంపుల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మోడి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుదాం



*పెనుబల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త*

మోడి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఇక్క జరిగిన సంఘం 7వ మహాసభలో మాట్లాడుతూ దేశంలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కోట్లాది మంది కార్మికుల సంక్షేమాన్ని కేంద్రంలోని మోడి ప్రభుత్వం గాలికొదిలేసి, కార్పోరే టర్లకు వత్తాసు పలుకుతూ ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 46 కార్మిక చట్టాలను లేబర్ కోడ్‌ల పేరుతో 4 చట్టాలుగా మార్చి కార్మికుల పని గంటలు, కనీస వేతనాల నిర్ణయాలను, సంఘం పెట్టుకునే హక్కును హరించి, నిర్మాణ కార్మికుల జాతీయ సంక్షేమ చట్టాన్ని మోడి సర్కారు ఎత్తి వేసిందన్నారు. కార్యక్రమంలో తుమ్మా విష్ణువర్ధన్, ఎస్‌వి. రమ, పి. రమ్య, చలమాల విఠల్‌రావు, మల్లూరు చంద్రశేఖర్, కొలికిపోగు సర్వేశ్వరరావు, షేక్ అబ్దుల్లా మాట్లాడారు. భారీ కార్మిక ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియూ అనుబంధ భవన, హమాలీ, టైలరింగ్, మిడ్ డే మీల్స్ తదితర రంగాల కార్మికులు 300 మంది పాల్గొన్నారు.

## అవార్డుకు పంచాయతీ రికార్డులు సిద్ధం

*కల్లూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని అయా గ్రామపంచాయితీలలో పలు శాఖల పరిధిలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు తీరును ఆన్‌లైన్‌లో పొందుపరచి, అట్టి రికార్డులను ఖమ్మం కలెక్టరేట్‌కు పంపించేందుకు సిద్దం చేసినట్లు ఎంపీఓ వీరస్వామి తెలిపారు. 2021-22 సంవత్సరానికి గాను గ్రామంలో మంజూరైన నిధులు, ఖర్చుల వివరాలు పంచాయితీలో జరిగిన అభివృద్ధి తదితర అంశాలపై రికార్డులు అంతర్జాలంలో పొందుపరచి, అట్టి రికార్డులను పరిశీలనకు పంపినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి పుట్టినరోజు వేడుకలు

*నేలకొండపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త:*

మాజీ ఎంపి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం నేలకొండపల్లి నందు మండల టిఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు చెరువు స్వర్ణ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. పిఎస్ఆర్ సెంటర్ నందు బర్త్‌డేకేక్‌ను పలువురు టిఆర్ఎస్ నాయకులు కట్‌చేసారు. అనంతరం, స్వీట్లు, పులిహర పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, చెరువు స్వర్ణ, మానుకొండ దుర్గారావు, కొర్లకుంట నాగేశ్వరరావు, వంగవీటి రవి, గండికోట సుబ్రమణ్యం, చిలకల సీతారావమ్మ, కమధనపు ప్రవీణ్, నాగరాజు, బట్టపోతుల కిరణ్, కాసాని నాగేశ్వరరావు, వాక శ్రీనాథ్, కడియాల నరేష్, పాగర్తి సుధాకర్, కళ్యాణం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.






## ప్రజాసమస్యలపై పోరాటమే భారత్ జోడో పాదయాత్ర



*ముదిగొండ,అక్టోబర్ 28, ప్రభాతవార్త :*

దేశంతో ప్రజల సమస్యల పరిష్కారానికి భారత్ జోడో పాదయాత్ర ద్వారా రాహుల్ గాంధీ పోరాటం చేపట్టారని అమ్మ ఫౌండేషన్ ఛైర్మన్, ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని శుక్రవారం పేర్కొన్నారు. మాజీ జడ్పీటీసీ మందరపు నాగేశ్వరరావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్‌తో కలిసి మాట్లాడుతూ రోజు రోజుకి పేద ప్రజలపై ప్రభుత్వాలు భారం మోపుతున్నాయన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించకపోగా ధరలు పెంచి ప్రజానీకానినన చిన్నా భిన్నం చేసూనత దేశాన్ని దిగజార్చుతున్నారన్నారు. భారత్ జోడో పాదయాత్రకు సంఘీభావంగా ఈ నెల 31న హైదరాబాద్ సమీపంలో పాదయాత్రలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు కొమ్మనేని రమేష్‌బాబు, మాజీ జడ్పీటీసీ పసుపులేటి దేవేంద్రం, ఎంపీటీసీ బిచ్చల బిక్షం, నాయకులు పల్లపాటి కృష్ణ, పందిరి అంజయ్య, రాంబాబు, ఎండి అజ్గార్, కందిమల్ల వీరబాబు, చిమ్మ సత్తి ఎల్లయ్య, మట్ట రవీందర్‌రెడ్డి, మల్లెల అజయ్ తదిరులు పాల్గొన్నారు.

## తొలిమెట్టును అమలు చేయండి

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 28 ప్రభాతవార్త:*



విద్యార్థుల్లో కొరవడిన కనీస అభ్యసన సామర్థ్యాలను మెరుగుపర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమాన్ని చేపట్టినట్లు మండల విద్యాశాఖ అధికారి బివి రామాచారి తెలిపారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రంలో శుక్రవారం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ (తొలిమెట్టు)పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా పాఠశాలల వారీగా తొలిమెట్టు పరిశీలనలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గుర్తించిన ప్రధాన లోపాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఉపాధ్యాయుల బోధన సామర్థ్యాలను పరీక్షించి వాటిని పరిశీలించిన పిదప గమనించిన లోపాలను అధిగమించేలా పలు సలహాలు, సూచనలు చేశారు. విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు తక్కువగా ఉన్న పాఠశాలలపై ప్రత్యేక దృష్టిసారించాని ఆయన సూచించారు. ఉపాధ్యాయులు కచ్చితమైన సమయ పాలన పాటిస్తూ విధులకు హాజరు కావాలని, లేని యెడల శాఖపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి వాసిరెడ్డి జ్యోతి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మి సుజాత, పార్థసారధి,డి.శ్రీను, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి పుట్టినరోజు వేడుకలు

*ఖమ్మం రూరల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:*



ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం పంచాయతీలోని సత్యనారాయణపురంలో గల టివిసి రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. టీఆర్ఎస్ జిల్లా నాయకులు తోటా చిన్న వెంకటరెడ్డి, ఖమ్మం రూరల్ సుడా డైరెక్టర్ గూడ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కేక్‌ను అభిమానులు, పార్టీ శ్రేణులు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్న అంటే నేనున్నా అంటూ ప్రతి ఒక్కరికి అండగా ఉండే పొంగులేటి మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం మిఠాయిలు పంచుకొని, టపాసులు కాల్చుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గోనె నాగిరెడ్డి, చిదుమల పెద్ద వెంకటరెడ్డి, హరిబాబురెడ్డి, మధురెడ్డి, ఎర్ర రవీందర్‌రెడ్డి, తోట శ్రీనివాసరెడ్డి, రమేష్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, శివారెడ్డి, హరీష్‌రెడ్డి, రోహిత్, నాగేశ్వరరావు, శ్రీనివాస్ సింగ్, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నరేష్, చిన్న, సాంబయ్య, మామిళ్ళ సామిరెడ్డి, ఎల్లయ్య, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగం పై చిత్తశుద్ధిలేని ప్రభుత్వం

*నేలకొండపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వానికి విద్యారంగం పై ఏమాత్రం చిత్తశుద్ధిలేదని టిఎస్‌యుటిఎఫ్ జిల్లా సహధ్యక్షుడు బుర్రి వెంకన్న, జిల్లా కార్యదర్శి పి.సురేష్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి నెల్లూరి వీరబాబు తీవ్రంగా ధ్వజమెత్తారు. ఉపాధ్యాయులకు ప్రమోషన్‌లు లేకుండా ఎనిమిదేళ్ళు కావస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నూతన విద్యావిధానం అశాస్త్రీయంగా ఉందని, దానిని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు. శుక్రవారం నేలకొండపల్లి నందు టిఎస్‌యుటిఎఫ్ మండల తొమ్మిదవ మహసభ జరిగింది. ఈ సమావేశంలో పలు తీర్మానాలు చేసారు. నవంబర్ 20వ తేదీన వైరాలో జరిగే సంఘం జిల్లా మహసభలను జయప్రదం చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. యుటిఎఫ్ మండల నూతన కమిటిని ఎన్నుకున్నారు. కమిటి అధ్యక్షుడుగా ఏ.విజయకుమార్, ప్రధాన కార్యదర్శిగా ఏ.గోవిందరావు, సహఅధ్యక్షులుగా టి.గురవయ్య, ఎన్.కవితారాణి, కోశాధికారిగా ఎస్‌కే.నవాబ్‌సాహెబ్, కార్యదర్శులుగా బి.మంగపతిరావు, పి.రామారావు, సురేష్, వెంకటరమణ, మంగేశ్వరీ, ఆడిటర్‌గా శ్రీనివాసరావు ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో ఆర్.అరవిందకుమార్, వి.భాస్కరరావు, సిహెచ్ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

*తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :*

టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదినం సందర్భంగా పొంగులేటి స్వరాజ్యం రాఘవరెడ్డి (పఅఎస్ఈఆర్) చారిట్రబుల్ ట్రస్ట్ వారిచే రైతుబంధు సమితి మండల కన్వీనర్, కిమ్స్ హాస్పిటల్స్ డైరెక్టర్





చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని రైతు వేదికలో కిమ్స్ ఆస్పత్రి వైద్యులచే ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని చావా రామకృష్ణ రామ సహాయం నరేష్‌రెడ్డి, మద్దినేని బేబీ, స్వర్ణకుమారి, స్థానిక సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లుతో కలిసి రిబ్బన్ కట్ చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మండలంలోని పలు గ్రామాల నుంచి ప్రజలు అత్యధిక సంఖ్యలో వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలు పొందారు. వైద్యులు వీరిని పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అదే విధంగా పలువురిని మెరుగైన వైద్యం కొరకు కిమ్స్ ఆస్పత్రికి సిఫారసు చేశారు. తొలుత పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా భారీ కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్లు , పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చావా శివరామకృష్ణ మాట్లాడుతూ.... ప్రజలకు సేవ చేయడం కోసమే ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరానికి సుమారు వెయ్యి మంది ప్రజలకు వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రామ్ పవన్‌కుమార్, రజిత, యార్లగడనడ యమున, కాట్రగడ్డ రంజిత్, రావేళ్ళ టీఆర్ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు మద్దినేని బేబి, స్వర్ణకుమారి, టీఆర్ఎస్ జిల్లా నాయకులు, బీరోలు సొసైటీ



చైర్మన్ రామసహాయం, నరేష్‌రెడ్డి, సర్పంచులు కొండబాల వెంకటేశ్వర్లు, వంచర్ల సత్యనారాయణరెడ్డి, పుల్లూరి నాగరాజు, ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్, బానోత్ నంద, ఉప సర్పంచి సిరిగద్దె ఉపేందర్, ఉప్పునూతల నాగేశ్వరరావు, కో ఆప్షన్ సభ్యులు సైపుద్దీన్, జాల కిరణ్, పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.

## పచ్చదనం, పరిశుభ్రత పై అవగాహన పెంచుకోవాలి

*నేలకొండపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త:*



విద్యార్థుల పచ్చదనం, పరిశుభ్రత పట్ల అవగాహన పెంచుకోవాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణ నందు ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు శ్రమదానం చేసారు. కళాశాల ఆవరణలో పేరుకు పోయిన చెత్తా చెదారంను తొలగించారు. పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైఎస్ ప్రిన్సిపాల్ మాధవరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్.ఎం.రఫీ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జోడో యాత్రలో పాల్గొన్న నర్సంపేట నాయకులు

*నర్సంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో భాగంగా శుక్రవారం నర్సంపేట డివిజన్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్‌గాంధీతో పాటు పాదయాత్రలో పాల్గొన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నక్తల్ నుంచి ప్రారంభమైన రాహుల్‌పాదయాత్ర శుక్రవారం నారాయణకేడ్ జిల్లాలో కొనసాగింది. ఈ పాదయాత్రలో వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ స్వయంగా రాహుల్‌గాంధీతో కలిసి నడిచారు. ఆమెతో పాటు మహిళానాయకురాలు మంతని సునిత, బంక సరళలు ఉన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, ఓబీసీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మున్సిపల్ కౌన్సిలర్ వేముల సాంబయ్యగౌడ్, గొర్రె నవీన్, నెక్కొండ కిసాన్ సెల్ అధ్యక్షుడు గైలక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది హెచ్ఆర్ఎంఎస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**ఖమ్మం క్రైం, అక్టోబర్ 28 ప్రభాతవార్త:**

పోలీస్ సిబ్బంది సమయం వృధా చేసుకోకుండా విధులకు అంతరాయం కలగకుండా రూపొందించిన హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ సిస్టం (హెచ్ఆర్ఎంఎస్) సేవలను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ ఆదేశించారు. పోలీస్ స్టేషన్ల తనిఖీలో భాగంగా శుక్రవారం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది తమకు సంబంధించిన అన్ని రకాల సర్వీస్ వివరాలను హెచ్ఆర్ ఎంఎస్‌లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తున్నారా



లేదా? ఆన్‌లైన్‌లో లాగిన్ అవుతున్నారా లేదా? అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ ఉద్యోగ సర్వీస్ సంబంధిత పూర్తి సమాచారం, పదోన్నతులు, ఇంక్రిమెంట్‌లు, సెలవులు,పనిష్మెంట్లు, జీత భత్యాలు, బదిలీలు, పోస్టింగ్, రిపోర్టింగ్,ఫిర్యాదులు, శిక్షణలు,



పతకాలు, రివార్డులు, అవార్డుల వంటి వివరాలు ఆన్‌లైన్‌లో చూసుకునే పరిస్థితి తీసుకురావాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ కేసు రికార్డులు, ఫంక్షనల్ వర్టికల్స్ తదితర అంశాలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ ఆంజనేయులు పాల్గొన్నారు.

# ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి : కలెక్టర్

**కొత్తగూడెం, అక్టోబర్ 28 – ప్రభాతవార్త:**

2015 సంవత్సరం కన్నా ముందు ఆధార్‌కార్డు తీసుకున్న వారు తప్పనిసరిగా నవీకరణ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు. ఆధార్ అప్‌డేట్‌పై శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో... ప్రభుత్వ పథకానికైనా ఉద్యోగ ధరఖాస్తు, ప్రభుత్వ పథకాల అమలు, లబ్దిదారులు ఎంపిక, బ్యాంకు ఖాతాలు తెరిచేందుకు, కుల, ఆదాయ, స్థానికత తదితర ధృవీకరణ పత్రాలకు, స్థలాల రిజిస్ట్రేషన్లు, సిమ్ కార్డుకు, రేషన్ కార్డులకు, స్కాలర్‌షిప్‌ల కోసం ఇలా పౌర సేవలన్నింటికీ ఆధార్‌ఖ కార్డును తప్పనిసరి చేశారరని అన్నారు. 2015 కంటే ముందు ఆధార్ కారుడన పొందిన ప్రతీ ఒక్కరూ యూఐడీఏఐ ఆదేశాల మేరకు తగిన గుర్తింపు పత్రంతో స్థానికతను మరో8సారి నవీకరించుకోవాలని కలెక్టర్ కోరారు. ఆధార్‌కార్డు ఆధారంగా కొనసాగుతున్న సేవలను భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పొందాలంటే ఆధార్‌కార్డు వివరాలు తప్పనిసరిగా పునరుద్దరించుకోవాలని చెప్పారు. ఆధార్ నమోదు కేంద్రాల్లో కేటాయించిన రుసుముతో సేవలను పొందవచ్చుని, ఈ మేరకు తగు చర్యలు చేపట్టాలని ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ విజయసారథిని కలెక్టర్ ఆదేశించారు.



# పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 28ప్రభాతవార్త:**

మన ఊరు–మన బడి కార్యక్రమం క్రింద చేపట్టిన పాఠశాల అభివృద్ధి పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్ కొణిజర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తనికెళ్ల ప్రాథమిక పాఠశాలలను సందర్శించి, పాఠశాలలకు వేసిన పెయింటింగ్ పనులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. తరగతి గదుల లోపల, బయట, కాంపౌండ్ వాల్‌కు వేసిన పెయింటింగ్‌ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తరగతి గదులు విద్యార్థులకు ఆకర్షణీయంగా, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. మన ఊరు – మన బడి కార్యక్రమం కింద మొదటి విడతగా 426 పాఠశాలలను అన్ని సౌకర్యాలతో అభివృద్ధి పరుస్తున్నట్లు ఆమె అన్నారు. తరగతి గదులు సౌకర్యవంతంగా ఉండడంతో పిల్లల్లో చదువు పట్ల ఆసక్తి కలుగుతుందని ఆమె తెలిపారు. జిల్లాలో 63పాఠశాలలను గుర్తించి, పెయింటింగ్‌కు చర్యలు చేపట్టినట్లు, 18 పాఠశాలల్లో పనులు ఇప్పటికే పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. ఇంకనూ పెయింటింగ్ పనులు ప్రారంభించని చోట వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. అదనపు కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య,ఇఇ నాగేశం, ఎంఈఓ శ్యామ్సన్, స్థానిక ప్రజాప్రతి నిధులు, అధికారులు పాల్గొన్నారు.



# రెండోరోజు బెటాలియన్‌ను తనిఖీ చేసిన డీఐజీ

**లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 28 – ప్రభాతవార్త:**

వార్షిక తనిఖీల్లో భాగంగా బెటాలియన్స్ డీఐజీ ఎంఎస్ సిద్విఖ్వీ మండలంలోని చాతకొండ 6వ బెటాలియన్‌ను శుక్రవారం నాడు కూడా తనిఖీ చేశారు. బెటాలియన్ ఆయుధ కర్మాగారంకు రక్షణ కోసం ఏర్పాటు చేసిన పోలీస్ సిబ్బంది గార్డ్ రూమ్‌ను ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ వీవీ రమణారెడ్డి, అదనపు కమాండెంట్ శ్రీనివాసరావు, సహాయ దళాధిపతులు సీతారాం, కాళిదాసు, వీరన్న, ఆర్ఐలు, ఆర్ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



# పట్టుబడిన 2500 కిలోల గంజాయి దహనం

**ఖమ్మం క్రైం, అక్టోబర్ 28 ప్రభాతవార్త:**



వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయిని పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ నేతృత్వంలో శుక్రవారం శాస్త్రీయ పద్ధతిలో దహనం చేశారు. ఖమ్మం జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన,సీజ్ చేసిన 2500 కిలోల ఎండు గంజాయిని పోలీస్ ఫైరింగ్ రేంజ్ మంచుకొండ అటవీ ప్రాంతంలో నిర్వీర్యం చేశారు. మొత్తం 28 కేసుల్లో గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలు జరిపిన నేరస్థులను అరెస్టు చేసినట్లు పోలీసు కమిషనర్ తెలిపారు. జిల్లాలోని ఠాణాల్లో న్వి ఉన్న సరుకును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల ఆధారంగా డీజీపీ సూచనల మేరకు నిర్వీర్యం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శభరిష్,ఏసీపీ వెంకటస్వామి,సిఐ తుమ్మ గోపి,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యంతో చదవాలి



**- మణుగూరు ప్రభుత్వ డిగ్రీకళాశాల ఫ్రెషర్స్‌డేలో డీఎఫ్‌వో లక్ష్మణ్‌రంజిత్‌నాయక్**

**- విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి**

**- మణుగూరు డీస్పీ ఎస్వీ.రాఘవేంద్రరావు**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్28:**

విద్యార్థులు చదువుకునే రోజుల్లోనే మంచిలక్ష్యాన్ని ఏర్పాటుచేసుకొని దానికోసం కృషిచేయాలని, లక్ష్యాన్ని సాధించడం కోసం ఎన్నికష్టాలనైనా ఆనందంగా అనుభవించిననాడే మంచిఫలితాలు సాధించగలుగుతారని డీఎఫ్‌వో లక్ష్మణ్‌రంజిత్‌నాయక్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్‌డే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తాను జీవితంలో ఎదుర్కొన అనేక ఇబ్బందులను, తన లక్ష్యానికి అనుగుణంగా సాధించిన విజయాన్ని విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా తెలియజేశారు. మంచి క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకొని ఉన్నతశిఖరాలను అధిరోహించాలన్నారు. తల్లిదండ్రులకు, చదువుకున్న కళాశాలకు కీర్తిప్రతిష్టలు తీసుకురావాలన్నారు. అనంతరం మణుగూరు డీఎస్పీ ఎస్వీ.రాఘవేంద్రరావు మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నతనంలోనే మంచి అలవాట్లు చేసుకోవాలన్నారు. మంచి క్రమశిక్షణకల్గిన జీవనవిధానం ద్వారానే లక్ష్యాలు సాధించగలమన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలన్నారు. కొందరు విద్యార్థులు చెడువ్యసనాలకు లోనై తమజీవితాలు నాశనం చేసుకుంటున్నారని అటువంటివాటి జోలికి వెళ్లకుండా ఉన్నతస్థానానికి చేరుకునే వరకు కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ప్రభుత్వకళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్, ఆర్టీసీ డిపోమేనేజర్ బి.శ్రీనివాసరావు, అధ్యాపకులు అనిల్‌కుమార్, డాక్టర్ అనురాధ, మహ్మద్ కరీం, డాక్టర్ రమేష్‌బాబు, జి.రామ్‌తిరుపతి, పి.భాస్కర్‌రావు, సాంబమూర్తి, అశోక్, నాగిరెడ్డి, జబ్బార్, సతీష్, శిరీష, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ బస్సులో రూ.6.60 లక్షల గంజాయి స్వాధీనం

**- వివరాలు వెల్లడించిన సీఐ సత్యనారాయణ**



**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 28 – ప్రభాతవార్త:**

కొత్తగూడెం బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సులో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని కొత్తగూడెం వన్‌టౌన్ పోలీసులు గురువారం పట్టుకోగా వాటికి సంబంధించిన వివరాలను పోలీసులకు వెల్లడించారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీఐ సత్యనారాయణ పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దంతెవాడ జిల్లాకు చెందిన కోవాసి సన్ను, కోవాసి భుత్‌రాం, కోవాసి సాదే, కోవాసి సునీల్‌లు 16 గంజాయి దిమ్మెలు సుమారు 33 కేజీలు ఉంటాయి. వీటి విలువ రూ.6,60,000 ఉంటుంది. కరీంనగర్ ఏరియాలోని గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మాలని భద్రాచలం వరకు బస్సులో వచ్చి మరలా భద్రాచలం నుంచి కరీంనగర్ వరకు బస్సులో వెళ్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై షాహిన్ తన సిబ్బందితో కలిసి కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో పరిశీలించగా బయటపడినట్లు చెప్పారు.